WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, నవంబర్ 29, 2024 | సంపుటి - 21 | సంచిక 71 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన

- డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం చర్యలు
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు

- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17.50 కోట్లు కేటాయింపునకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**హైదరాబాద్, నవంబర్ 28(నినాదం):**

మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది.

2లో..



### భారీ విస్తరణపై 'బన్యన్ నేషన్'

## రూ.200 కోట్ల వ్యయం

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నినాదం:**

ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమతో సర్క్యులర్ ఎకానమీ (వృత్తాకార ఆర్థిక వ్యవస్థ)కి తోడ్పడుతున్న అంకుర సంస్థ 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల పెట్టుబడితో భారీ విస్తరణ చేపట్టేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు సంస్థ ప్రతినిధులు సచివాలయంలో తనను కలిసిన అనంతరం ఆయన వివరాలు తెలిపారు. ప్రస్తుతం పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక

2లో..



### పార్టీ మార్పుపై

## ఆదేశాలు ఇవ్వలేం

- హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, నినాదం:**

2లో..

పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు.

### మహా ముఖ్యమంత్రిగా

## ఫడ్నవీస్!?

- బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!
- శివసేనకు 12 మందికి మంత్రి పదవులు
- అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మందికి..

2లో..



### 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్

## ప్రమాణ స్వీకారం

### జార్ఖండ్ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం



2లో..

### 3 లక్షల మందికి త్వరలో

# రుణమాఫీ

- ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు
- రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.**



**హైదరాబాద్,నవంబర్ 28(నినాదం):**

రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని తప్పులను సరిచేశారని వివరించారు.వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

### త్వరలోనే దివ్యాంగులకు

## రూ.6,000 పింఛన్

### దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భర్తీచేస్తాం

- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి



**హైదరాబాద్, నవంబర్ 28 (నినాదం):**

మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది.

▸▸తరువాయి2లో



### తెలంగాణపై

## తుఫాన్ ఎఫెక్ట్

### రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!

### పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

**హైదరాబాద్, నినాదం:**

లంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది.

▸▸ 2లో

### యూపీఎస్సీ మెయిన్స్

## ఫలితాలు విడుదల

- మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే
- వరుసగా రెండు, మూడు స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్

**న్యూఢిల్లీ, నినాదం:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అబ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి.

▸▸తరువాయి2లో

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

### అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం

- భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ
- సర్క్యులర్ జారీ చేసిన నవీన్ మిట్టల్

2లో..

**హైదరాబాద్,నవంబర్ 28(నినాదం):**

ధరణి పెండిరగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు.

### 100 మార్కులకు

# ఎగ్జామ్స్

2లో..

### ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు

- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024–25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.





## భారీ విస్తరణపై 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల వ్యయం

**మొదటిపేజీ తరువాయి**

వాడలో 15 వేల టన్నుల వార్షిక సామర్థ్యంతో 'బన్యన్ నేషన్' రీ సైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తోంది. దీనిని 45 వేల టన్నులకు విస్తరించడానికి ఏర్పాట్లు చేసుకుంటోందని ఆయన చెప్పారు. విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ ను ఈ సంస్థ యూనిలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు విక్రయిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న 'బన్యన్ నేషన్' లాభాల్లో నడుస్తోందని చెప్పారు. కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం వారు మరికొంత భూమిని అడుగుతున్నారని, దీనిపై టీజీఐఐసీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఐటీ సలహాదారు సాయికృష్ణ, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్, బన్యన్ నేషన్ సిఇఓ మణి వాజిపేయ్, సిఓఓ రాజ్ కిరణ్ మదనగోపాల్ లు పాల్గొన్నారు.

## త్వరలోనే దివ్యాంగుల రూ.6,000 పింఛన్

అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి ప్రభుత్వం చర్యలు

ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్‌వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండిరగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడిరచారు. ధరణి పెండిరగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

## తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయం లోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

## యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్టు చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

## పార్టీ మార్పుపై ఆదేశాలు ఇవ్వలేం

ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

# మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన

**మొదటిపేజీ తరువాయి**

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల




ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట'

**డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ**

హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి సిద్ధమైంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం పట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలను వెల్లడిరచారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించనున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు ఇందులో పాల్గొంటారని కేటీఆర్ చెప్పారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని%ా%. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని%ా% ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం



**రాంచి, నినాదం:** జార్ఖండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీ లో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్ధా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

## కమలం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయ్

**అరాచకాలపై బీజేపీ నోరు విప్పడం లేదు : కేటీఆర్**

**హైదరాబాద్** : రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్** : రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?



**ముంబై, నినాదం:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడిరచారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

# విప్లవోత్సాహంతో పిఎల్‌జిఏ వారోత్సవాలు జరుపుకుందాం

**మావోయిస్టు పార్టీ చర్ల శబరి ఏరియా కమిటీ పిలుపు**


**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

డిసెంబర్ 2 నుంచి 8 వరకు పిఎల్‌జిఏ వార్షికోత్సవాలను గ్రామ గ్రామాన విప్లవోత్సాహంతో ఘనంగా జరుపుకుందామని మావోయిస్టు పార్టీ చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పిలుపునిచ్చారు. ఆ మేరకు గురువారం మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కగార్ యుద్ధాన్ని తిప్పికొడుతూ దోపిడీ రహిత సమాజం కోసం యువతి, యువకులు పిఎల్‌జిఏ సైన్యంలో చేరాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. భారతదేశంలో ప్రజలకు అంతులేని కష్టాలు, కన్నీళ్లకు కారణమైన ఈ దోపిడీ వ్యవస్థ కూల్చి నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో మావోయిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) పోరాడుతుందని,

2000 సంవత్సరం డిసెంబర్ 2న ఆవిర్భవించిన పిఎల్‌జిఏకి 24 ఏళ్ళు నిండుతున్నాయని పేర్కొన్నారు.

విప్లవ ప్రతిఘాతక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకంలో భాగంగా దేశంలో అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో 'కగార్' ఆపరేషన్ (ప్రజలపై యుద్ధం) కొనసాగుతుందని పేర్కొన్నారు విప్లవోద్యమ ప్రాంతాల్లో 8 లక్షల సాయుధ బలగాలను మోహరించి నిత్యం బాంబింగ్ చేస్తూ నిత్యం భయాంతక వాతావరణం నెలకాల్పుతోందని పేర్కొన్నారు.
గ్రామాలను చుట్టుముట్టి అమాయక ఆదివాసీ ప్రజలను చంపుతూ సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గత 10 నెలల కాలంలో దేశవ్యాప్తంగా 254 మంది కామ్రేడ్స్ అమరులైనారని, వీరిలో 64 మంది గ్రామీణ ప్రజలతో పాటు ఆరు నెలల పసికందును కుండా హత్య చేశారని పేర్కొన్నారు.

2047 నాటికి కార్పొరేట్ హిందూ దేశ నిర్మాణానికై ప్రజలపై యుద్ధాన్ని రెట్టింపు చేస్తూ ఆదివాసీ ప్రజల అభివృద్ధికై పాటుపడుతున్నట్లు నమ్మిస్తోందని పేర్కొన్నారు. ఈ దోపిడి ప్రభుత్వం దేశంలోని అడవులన్నింటినీ అప్పగించి అడవిలో నివసించే ఆదివాసి ప్రజలను భారీ సంఖ్యలో విస్థాపితులను చేయ




పన్నాగం పన్నుతున్నారని పేర్కొన్నారు. ఆదివాసి యువతీ, యువకులను పోలీసు, పారామిలటరీ, మిలటరీ బలగాల్లో భర్తీ చేసుకొని వారి ద్వారానే తమ తోటి ఆదివాసులను నిర్మూలిస్తూ మన వేలుతో మన కంటినే పొడిచే విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజల బ్రతుకుల్లో ఎలాంటి మార్పులేదని పేర్కొన్నారు. పోరాటాలతో పురుడు పోసుకున్న తెలంగాణ నేలపై హక్కులను అడిగే స్వేచ్ఛ ప్రజలకు లేకుండా పోయిందని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. దేశ, విదేశీ కార్పొరేట్ కంపెనీలను ఆహ్వానించి రాష్ట్ర సంపదని అప్పగిస్తున్నారని, ప్రశ్నించే ప్రజలపై ఊపా కేసులు బనాయిస్తూ జైల్లో బంధిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో ఈ సంవత్సరం 11 మందిని హత్య చేశారని పేర్కొన్నారు. బిజెపి పార్టీతో కలిసీ దేశాన్ని కార్పోరేటికరణ చేస్తున్నాడని పేర్కొన్నారు. నిత్యం అడవులను జల్లెడపడుతూ భయాంతక పరిస్థితిని నెలకబ్బతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను, కష్టాలను పక్కతోవ పట్టిస్తూ ప్రకృతి వనరుల దోపిడీ కోసం, శ్రమశక్తిని కొల్లగొట్టడం కోసం పర్యావరణాన్ని వినాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగలు రాజ్యమేలినన్నాల్లు ప్రజలకు కష్టాలు తప్పవని, అరకొర పథకాల ఆశచూపి ప్రజలను భ్రమలో ముంచుతున్నారని పేర్కొన్నారు. జనం కోరుకుంటున్న స్వేచ్ఛ, సమానత్వం ఆకలి చావులులేని నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై అంతిమంగా సోషలిజం, కమ్యూనిజం సాధించే లక్ష్యంతో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో విప్లవోద్యమాన్ని పురోగమింప చేయండని పేర్కొన్నారు. ప్రజాసైన్యంలో చేరి పోరాడితో అంతిమ విజయం ప్రజలదే అనే నిజాన్ని నమ్మి పోరాటంలో కలిసి రావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.




## బంగ్లాదేశ్ లో మైనార్టీలను తరిమివేసే విద్వేష క్రీడ!

సంపాదకీయం

ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్‌లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు. అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్టు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ పక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడిరచారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకిక వాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. `రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి. దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడిరది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది. మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్గనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ది పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణాయం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరించాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి.

## మంచు మాటున మహా కాలుష్యం

ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం. మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.



## ధనిక దేశాల దురాశ.. మొక్కుబడిగా 'కాప్' సదస్సులు




**ప్రపంచ వాతావరణ సదస్సు కాప్`29 అజర్ బైజాన్‌లోని బాకులో జరిగింది.**

నవంబర్ 11`22 మధ్య జరగాల్సిన ఈ సదస్సును అంతర్గత విభేదాలు, వాగ్వివాదాల వల్ల రెండు రోజులు పొడిగించారు. అయినా వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలన్న లక్ష్యం నీరుగారిపోయిందని వర్ధమాన దేశాలు నిరసిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ అనేది, ఇంకేమాత్రమూ శీతల దేశాల శాస్త్రీయ చర్చలకో, ఎవరో కొందరు లకైమెట్ శాస్త్రవేత్తల హెచ్చరికలకో పరిమితమైనది కాదు. ఆ ఫలితాలను ఇప్పుడు స్వయానా అనుభవిస్తున్నాం. ఉత్తర భారతం లోనే కాదు, యూరోప్‌లో కూడా ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతున్నాయి. భూష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గించాలనే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను, 20 ఏళ్లకు లెక్కించి చెప్పాలనే సాంకేతిక కారణం పక్కన పెడితే, ఇప్పటికే 1.5 డిగ్రీల మార్కును దాటేశాము. వాతావరణ మార్పుల తీవ్రత వల్ల చాలా ప్రాంతాలు నివాసయోగం కాకుండా పోతున్నాయి. వాతావరణ విపరీతాల వల్ల దిగువ ప్రాంతాలే కాక, అన్ని ప్రాంతాలకూ తీవ్రమైన నష్టం జరుగుతోంది. చరిత్రలో ఒక లక్షా 25 వేల సంవత్సరాలకు ముందు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆఫ్రికాను వదిలి యురేషియాకు పోతున్న సందర్భం అది. ఇప్పుడు మళ్లీ ఈ వాతావరణ అస్థిరతలు ఎక్కడికి దారితీస్తాయో, అర్థం కాని పరిస్థితి ఉంది. ధనిక దేశాలు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను దీర్ఘకాలంగా వాడుతున్నాయి. ఇది భూగోళం వేడెక్కడానికి కారణమవుతోంది. దీనివల్ల సముద్రాలు పొంగి ద్వీపదేశాలు ముంపునకు గురవుతున్నాయి. అవి క్రమంగా అదృశ్యమయ్యే ప్రమాదముంది. వాతావరణ మార్పులు తెచ్చిపెడుతున్న వరదలు, తుపానులు, అనావృష్టి వంటివి పేద దేశాలను ఎక్కువగా నష్టపరుస్తున్నాయి. ఈ నష్టాలకు పరిహార నిధిని ఏర్పాటు చేస్తారనీ, దాని పరిమాణాన్ని కాప్`29లో నిర్ణయిస్తారని ఆశించారు. భూతాపానికి దారితీస్తున్న కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కొత్త మార్గాలను గుర్తిస్తారనీ భావించారు. భూఉష్ణోగ్రత పెరుగుదల 2030కల్లా 1.5డిగ్రీల సెల్సియస్ ను చేరుకుని, ఆపైన మించిపోవచ్చని ఐరాస అనుబంధ సంస్థ యూఎన్ఈపీ తాజా నివేదిక హెచ్చరించింది, దీన్ని నివారించడానికి కాప్`29 దిశానిర్దేశర చేస్తుందని అందరూ విశ్వసించారు. వాతావరణ మార్పుల నిరోధానికి గతంలో క్యోటో, పారిస్, గ్లాస్గో, దుబాయ్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాల అమలుకు కాప్`29 గట్టి చర్యలు తీసుకొంటుందనీ భావించారు. భూతాపానికి బాధ్యులైన సంపన్న దేశాలు మరింత ఎక్కువ బాధ్యత తీసుకుని శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే డిమాండ్ ఉంది. వాతావరణ మార్పుల వల్ల నష్టపోతున్న తమకు భారీగా ఆర్థిక సాయం చేయాలనీ పేద దేశాలు కోరుతున్నాయి. ఇందుకోసం కాప్`29 సదస్సులో ఎక్కువ నిధులిస్తూ నూతన సమష్టి పరిమాణాత్మక లక్ష్యాల నిర్దేశర జరుగుతుందని ఆశించారు. తీరా కేటాయింపులను చూసి వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. తీవ్ర నిరసననూ తెలిపాయి. సంపన్న దేశాలు తమ కష్టనష్టాలను పట్టించుకోకుండా తోచినంత విదిలిస్తున్నాయని అవి మండిపడుతున్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక సాయం అవసరమని పేద దేశాలు స్పష్టం చేస్తున్నాయి. కానీ, కాప్`29లో ధనిక దేశాలు 30 వేల కోట్ల డాలర్లతో సరిపెట్టాయి. అది కూడా 2035 నుంచి అందిస్తామని మెలిక పెట్టాయి. ఇది అరకొర మొత్తమేనని భారత్ సైతం గట్టిగా నిరసించింది. నైజీరియా, క్యూబా, బొలీవియా, చిన్న ద్వీప రాజ్యాల సంఘం, ఆఫ్రికా గ్రూపు, అల్పాదాయ దేశాల సంఘం కూడా నిరసన గళం విప్పాయి. సంపన్న రాజ్యమైన కెనడా కూడా పేద దేశాలతో గొంతు కలపడం విశేషం. వాతావరణ ?, నాన్స్ సమస్య ఇకముందూ రగులుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. సంపన్న దేశాలు 2020 నుంచి వాతావరణ ?, నాన్స్ కింద ఏటా 10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని వాగ్దానం చేశాయి. 2022లో సదరు లక్ష్యాన్ని అందుకున్న ఆ దేశాలు 2025 వరకు దీన్ని కొనసాగిస్తామన్నాయి.

### ఇప్పుడు తమ సాయాన్ని 30వేల కోట్ల

డాలర్లకు పెంచుతున్నామనీ, అదీ ఉదారంగా ఇస్తున్నదేనని వాదిస్తున్నాయి. వాస్తవానికి 2030కల్లా 50వేల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని అవి మొదట్లో ప్రతిపాదించాయి. అది చివరికి 30వేల కోట్ల డాలర్లకు తగ్గింది. వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్`30 సభలో వార్షిక వాతావరణ ఫైనాన్స్‌ను 1.3లక్షల కోట్ల డాలర్లకు పెంచే విషయం పరిశీలిస్తామన్న మాటతో సరిపెట్టేశారు. వాతావరణ వైపరీత్యాలతో 2049 నాటికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏటా 19 నుంచి 59 లక్షల కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు`అక్టోబరు మాసాల్లో కేవలం రెండు తుపాన్లతో అమెరికాకు 10వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. 2023లో చైనా ప్రకృతి ఉత్పాతాలతో 4200 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. పేద దేశాల సంగతి చెప్పనవసరమే లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పేద దేశాలకు ఆర్థిక సాయం కోసం 72 కోట్ల డాలర్లతో నష్టనివారణ నిధిని ఏర్పాటు చేయాలని కాప్`29 నిశ్చయించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. అమెరికా 1.75 కోట్ల డాలర్లను నిధికి అందిస్తానని వాగ్దానం చేసింది. అయితే, వాతావరణ మార్పులు బూటకమని వాదించే ట్రంప్ ప్రభుత్వం రానుంది. దీంతో ఆ కొద్ది సాయమైనా అందేది అనుమానమే. ప్రపంచంలో పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030కల్లా మూడు రెట్లు పెంచాలనేది కాప్`29 లక్ష్యం. కానీ, శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యేక తీర్మానం చేయకపోవడం గమనార్హం. దీనివల్ల సంపన్న దేశాలు బొగ్గు, చమురును యథేచ్ఛగా వినియోగిస్తాయనే ఆందోళన వ్యక్తమైంది. వాతావరణ మార్పుల నిరోధానికి సంపన్న, వర్ధమాన దేశాలు ఒక్కతాటిపై నడవడం తప్పనిసరి. ఈ విషయంలో ఏకాభిప్రాయం లోపించడం కాప్`29లో స్పష్టంగా కనిపించింది. ఇక, ఇప్పుడు భూగోళం ఒక ప్రమాదపు అంచున ఉంది. ఇక వెనక్కు తీసుకోలేనంతగా వాతావరణ మార్పులు జరుగు తున్నాయి.

### ఇది ఇక ఒక్క ధనిక దేశాల సమస్య మాత్రమే కాదు

అయితే వారి దృష్టి అంతా ఇప్పుడు ఉక్రెయిన్‌లో రష్యాను ఏ విధంగా సైనికంగా ఓడించాలి, చైనాను ఆర్థికంగా ఎట్లా చుట్టుముట్టాలి అనేదే. పాలస్తీనాలో మానవ హననం జరిగినా సరే. చమురు సమృద్ధిగా వున్న పశ్చిమాసియాను లొంగదీసుకోవడానికి ఇజ్రాయిల్‌ను ప్రయోగించడం, మిగిలిన ప్రపంచంపై ఆధిపత్యం చలాయించడం ఎలా? అన్నదే వారి ఆసక్తి.ఇదే వారి సూత్ర బద్ధత (రూల్ బేస్డ్ ఆర్డర్). జి7 దేశాలు, ప్రకృతి నియమాలకే కాదు. ఇతర దేశాలకు కూడా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. తమ పెత్తనాన్ని నిలుపు కోవడానికి గుప్పెడన్ని ధనిక దేశాలు అందరి భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక మెరుగైన ప్రపంచాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలనేది పెద్ద సవాలు.

## వ్యవసాయంలో "డ్రోన్ల" సాంకేతికత



ప్రతీ ఎనిమిది సంవత్సరాలకు యే రంగంలోనయినా చెప్పుకోదగ్గ మార్పులు వస్తాయనేది అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. వ్యవసాయ ఆధారిత దేశమైన మన దేశంలో సుమారు 77% శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారానే ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం ఈ రంగం ద్వారా సమకూరుతుంది. రైతన్న అనుకూలించని ప్రకృతి, పంట దిగుబడిలో క్షీణత, ఖరీదైన రసాయన మందులు వాడాల్సిరావడం, నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం లాంటి ఎన్నో ఒడిదుడుకులను పంట చేతికొచ్చేవరకు ఎదుర్కొంటున్నాడు. రాను రాను వ్యవసాయంపై అధిక ఖర్చు పెట్టవలసి వస్తుంది. మారుతున్న కాలంతోపాటు, పెరుగుతున్న జనాభాకి సరిపడా ఆహారం పండించాలన్నా, వ్యవసాయంలో పెరుగుతున్న వ్యవసాయ కూలీల కొరతను అధిగమించాలన్నా వ్యవసాయంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. ఈ నూతన సాంకేతికతలో వ్యవసాయ డ్రోన్లు ముందు వరుసలో ఉంటాయనేది కాదనలేని నిజం.

### సమర్ధవంతమైన పర్యవేక్షణ:

మెరుగైన సామర్థ్యంతో కూడిన డ్రోన్‌లు పెద్ద పంటపొలాలను త్వరగా సమర్ధవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తాయి. మెరుగైన ఖచ్చితత్వం కలిగిన అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేస్తాయి. ఇవి సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతాయి. వృక్షసంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలను అంచనావేస్తాయి. వీటి ఆధారంగా సమస్యలను ఎదుర్కోవడానికి రసాయనాల ఖచ్చితమైన మొత్తాలను వర్తింపజేయడం ద్వారా మొత్తం ఖర్చును తగ్గించవచ్చు. నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందిస్తాయి. పంట ఆరోగ్యంపై డేటాను సేకరించేందుకు, వాతావరణ పరిస్థితులను పర్యవేక్షించడానికి రైతులకు సూచనలను సలహాలను అందించడానికి, కరువులు, వరదలు లేదా వడగళ్ల వానలు వంటి విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. పంట ఎత్తు, దిగుబడిని కొలవడానికి ఖచ్చితమైన అంచనాలను అందించడానికి, వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడంలో వినియోగించవచ్చు.

### బహుళ సహాయకారి:

డ్రోన్లో పురుగుమందులు, పోషకాలను నింపడానికి 5 నుంచి 10 కిలోల అధిక సామర్థ్యం కలిగిన మానవరహిత ట్యాంకు ఉంటుంది. సాంప్రదాయక ఎరువుల కంటే పంట ఉత్పాదకతను 8% నుండి 25% పెంచి, పర్యావరణ ప్రభావాన్ని 50% నుండి 70% వరకు తగ్గించే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైన నానో యూరియా, నానో డిఎపి లను సమర్ధవంతంగా పిచికారీ చేయొచ్చు. డ్రోన్ కేవలం 15 నిమిషాల్లో దాదాపు ఎకరం భూమిలో పురుగుమందును ఏకరీతిగా పిచికారీ చేస్తుంది. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తిపై పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకొని మానవ ప్రమాదాలను తగ్గిస్తాయి. విత్తనాలు, మొక్కలు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. రైతులు వారి పంటలను వివరణాత్మకంగా వీక్షించవచ్చు. వీటివలన తెగుళ్లు, వ్యాధులు, పంట నష్టాన్ని గుర్తించి నిరోధించడానికి, పంట నాణ్యత పరిమాణాన్ని మెరుగుపరచవచ్చు. విత్తనాలు నాటడానికి అవసరమైన శ్రమను, సమయాన్ని తగ్గిస్తాయి. ఇది రైతులకు మెరుగైన సామర్థ్యం, మెరుగైన పంట దిగుబడి, తగ్గిన ఖర్చులు, మెరుగైన ఖచ్చితత్వం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఎరువులు, పురుగుమందులు వేసేటప్పుడు వాటిని తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగుల లేదా పాముకాటు వంటి అనేక సమస్యల నుండి కాపాడుతాయి. హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగా ఇబ్బందులను నివారణలో రైతులకు సహాయపడతాయి. పంట పొలాల వైమానిక చిత్రాలు వీడియోలను రూపొందించడానికి, వాటిని మార్కెటింగ్ ప్రమోషన్ ప్రయోజనాలను పొందవచ్చు. పొలాల నుంచి కూరగాయలు, పండ్లు, మొదలైన వాటిని మార్కెట్లకు తీసుకెళ్లడానికి కూడా వీటిని ఉపయోగించవచ్చు. తక్కువ నష్టంతో, తక్కువ సమయం వెచ్చించి నేరుగా వీటి ద్వారా మార్కెట్ కు సరఫరా చేయడం వల్ల రైతులకు నష్టాలను తగ్గించి లాభాలను పెంచుతాయి.

### ఉపాధి కల్పన:

వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి పుష్కలమైన అవకాశాలను కూడా అందిస్తుంది. వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీకి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల డ్రోన్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షకులు అవసరం కాబట్టి ఇవి గ్రామీణ ప్రాంతంలో యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. డ్రోన్ పరిశ్రమకు మద్దతు, పరిష్కారాలను అందించగల డేటా విశ్లేషకులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, హార్డ్‌వేర్ తయారీదారులు వంటి పరోక్ష ఉపాధి అవకాశాలను కూడా డ్రోన్‌లు సృష్టించగలవు. మనదేశంలో డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి తయారీ సామర్థ్యానికి 5,00,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా.

### భయాలు పోగొట్టాలి :

డ్రోన్ సాంకేతికతను స్వీకరించడానికి ఆటంకం కలిగించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరం తగ్గుతుందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చాలా మంది కూలీలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జనాభాలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయంలో డ్రోన్లను ప్రవేశపెట్టడానికి ఇది ఒక అవరోధంగా మారవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి మరిన్ని ప్రయత్నాలు, చొరవలు అవసరం. డ్రోన్‌లను నిర్వహించడానికి శిక్షణ, నైపుణ్యం అందించాలి. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగానికి అనుకూలమైన ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం అవసరం. డ్రోన్లు భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి, దేశ ఆహార భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి శక్తివంతమైన సాధనం. అయితే వీటిని ఉపయోగించడంలో కొన్ని సందేహాలను, రైతుల భయాలను పోగొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

– జనక మోహన రావు దుంగ
8247045230

## ఇజ్రాయెల్`హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడిరది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు.ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు.అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది.

అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు.

## కడప ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



**అమరావతి:** వైసీపీ నేత, కడప లోక్ సభ సభ్యుడు అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప జిల్లా కోర్టు కొట్టివేసింది. అసభ్య పోస్టుల వ్యవహారంలో అరెస్టైన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు పోలీసులు రాఘవరెడ్డిపై కేసు నమోదు చేశారు. పదహారు రోజులుగా రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు.దీంతో అరెస్ట్ భయంతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సునీత, విజయమ్మపై వర్రా రవీందర్ రెడ్డితో రాఘవరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

## తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి

- భక్తులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం
- వివాదాలు లేకుండా టీటీడీ పాలన
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అమరావతి:**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు.

## ఒక పోస్టుపై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు పెడుతున్నారు

- ఒక విషయంపై ఇన్ని కేసులు పెట్టడం సమంజసం కాదు
- ఏపీ హైకోర్టులో రామ్ గోపాల్ వర్మ మరో పిటిషన్



**అమరావతి:** చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మార్ఫింగ్ ఫోటోలను షేర్ చేసిన కేసులో పోలీసు విచారణకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఏపీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. ఎక్స్‌లో తాను పెట్టిన పోస్టుపై అనేక కేసులు నమోదు చేస్తున్నారని... ఒక విషయంపై ఇన్ని కేసులు పెట్టడం సమంజసం కాదని పిటిషన్ లో ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తుండటం చట్ట విరుద్ధమని అన్నారు. ఇకపై కేసులు పెట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులను క్వాష్ చేయాలని హైకోర్టును కోరారు. మరోవైపు వర్మ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో నిన్న విచారణ జరగాల్సి ఉంది. అయితే, ఆ పిటిషన్ విచారణకు రాలేదు. ఈరోజు వర్మ పిటిషన్ పై విచారణ జరిగే అవకాశం ఉంది. వర్మ కోసం పోలీసు బృందాలు గాలిస్తూనే ఉన్నాయి. విచారణకు హాజరుకాకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వర్మపై పోలీసులు ఆగ్రహంతో ఉన్నారు. కాగా తాజాగా మరోసారి ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కోసం పోలీసులు వెతకడంపై ఆర్జీవీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడికి పారిపోలేదన్నారు. ఒకవేళ తనను పోలీసులు అరెస్ట్ చేస్తే, జైల్లో కూర్చుని కథలు రాసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఒంగోలు పోలీసులు తనను అరెస్టు చేయడానికి రాలేదన్నారు. వాళ్లు కనీసం తన ఆఫీస్‌లోకి కూడా రాలేదని తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పలువురు తనకు ఫోన్ చేసి పరామర్శించడం చేస్తున్నారని, అది నచ్చకే ఫోన్ స్విచ్ఛాఫ్ చేశానని చెప్పుకొచ్చారు.

## మండలంగా మల్లంపల్లి

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ములుగు జిల్లాలో కొత్తగా ఓ మండ లం ఆవిర్భవించింది. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలనే స్థానికుల కోరిక నెరవేరింది. మల్లంపల్లి కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ గురు వారం ఉత్తర్వులు విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన ఈ మండలం తో ములుగు జిల్లాలో మండలాల సంఖ్య పదికి చేరింది. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జి.వో విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞ తలు తెలిపారు. ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాద యాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ప్రజల ఆకాం క్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి రెవెన్యూ మండలంగా సంపూర్ణమైన జీవో విడుదల చెయ్యడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తన్నారు.

## విశాఖను భయపెడుతున్న డయేరియా కేసులు



**అమరావతి:** మహా విశాఖ నగర పాలక సంస్థలో డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో చాలావరకు భయాందోళనలు నెలకొన్నాయి. విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం నగరంలో డయేరియా కేసులు ఒక్కసారిగా 13 నుంచి 16 వరకు నమోదయ్యాయి. దీంతో నగరంలో భయాందోళనలు మొదలయ్యాయి. సాధారణంగా చలికాలం మొదట్లో, వర్షాకాలం మధ్యలో ఎక్కువగా డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. అయితే ఈ శీతాకాలం సీజన్లో ప్రస్తుతం 16 కేసులు నమోదు అవడంతో అధికా రులు కూడా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఎందుకు 16 కేసులు నమోదు అయ్యాయనే విషయం మీద ఇప్పటికే విచారణ మహా విశాఖ నగర పాలకసంస్థ (జీవీఎంసీ) పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. ఈ 98 వార్డుల్లో మురికివాడలనేవి చాలా తక్కువగా ఉన్నాయి. 98 వార్డుల్లో 15 నుంచి 20 కి లోపే వేళ్లపై లెక్కపెట్టుకునేలా మాత్రమే మురికివాడల్లో నివసించే ప్రజలు ఉంటున్నారు. అటు గాజువాక నుంచి ఇటు భీమిలి వరకు చాలా వరకు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది అప్పటి కప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఉదయం ఇళ్ల వద్ద చెత్తలు తీసే దగ్గర నుంచి సాయంత్రం వరకు చాలా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేస్తోంది. ఇక డయేరియా ఎక్కువగా వచ్చేది నిల్వనీరు, మురుగునీటి వల్లేనన్న సంగతి తెలిసిందే. ఈ అపరిశుభ్ర నీటిని ఆశ్రయించి దోమలు, ఈగలు వంటి కీటక జాతి పుడుతుంది. ఇందులో కొన్ని రకాల దోమల వల్ల డయేరియా కేసులు వచ్చే అవకాశం నేపథ్యంలో ప్రస్తుతం అన్నిచోట్ల కూడా శానిటేషన్‌ను తీవ్రతరం చేసింది జీవీఎంసీ. ప్రస్తుతం విశాఖపట్నం, గోపాలపట్నం అలాగే 104 ఫోర్ ఏరియా ప్రాంతంలో డయేరియా కేసులు నమోదయ్యాయి. దాదాపు 16 వరకు కేసులు నమోదైనట్టు అధికారికంగా అధికారులు ధృవీకరించారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో 13 మందికి ప్రస్తుతం ఏ ప్రాణాపాయం లేదని, కోలుకున్నారని అధికారులు చెబుతున్నారు. మరో ముగ్గురు పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉన్నప్పటికీ వారు కూడా కోలుకుంటారని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జగదీశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డయేరియాకి గురైన 16 మంది బాధితులను విశాఖ కెజిహెచ్ కి తరలించి ప్రత్యేక వైద్యం అందించారు. చికిత్స అందించి 13 మందిని ఇప్పటికే ప్రాణాపాయం లేకుండా చేశారు. మిగతా ముగ్గురిని కూడా రేపు డిశ్చార్జ్ చేస్తామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు. ముఖ్యంగా దోమల కారణంగా ఏ డయేరియా కేసు నమోదు కాలేదని, కేవలం ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే ఈ 16 కేసులు నమోదయ్యాయని అంటున్నారు. ఇవి కూడా రేపు సాయంత్రం కల్లా మొత్తం క్లియర్ అయిపోతాయని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు.


MOTILAL OSWAL HOME LOANS

**మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పరేల్ ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025, సిఎస్: 8291889898
వెబ్ సైట్: www.motilaloswalhf.com, ఇ-మెయిల్: hfquery@motilaloswal.com

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొనుచూ మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MOHFL) వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు జారీచేసిన డిమాండ్ నోటీసు(లు) ల ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలను సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు డిమాండ్ నోటీసు(లు)లను రుణగ్రహీత(లు) ఉద్దేశ్యపూర్వకముగా నిరాకరిస్తున్నట్లు ఈ క్రింది సంతకందారు సహేతుకంగా భావిస్తున్నారు. అందుకుగాను ప్రత్యామ్నాయ సేవల క్రింద సదరు రూల్స్ ప్రకారం నోటీసు అతికించుట మరియు ప్రచురణ ద్వారా జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు(లు) ల విషయములు ఈ క్రింది విధముగా ఉన్నవి:

| క్ర. సం. | రుణ ఒప్పందం నెం./ రుణగ్రహీత(ల)/ సహ-రుణగ్రహీత(ల) పేరు/ సహ-దరఖాస్తుదారు పేరు/హామీదారు పేరు | డిమాండ్ నోటీసు తేదీ మరియు రావలసిన బకాయి మొత్తం | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | LXMOVIJAYW921-220626750 / LXMOVIJAYW721-220627286 నాగరాజు అంగిరేకుల/ పార్వతి అంగిరేకుల | 13.11.2024 / Rs. 18,86,060/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై ఆరు వేల అరవై మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522305, జెడ్‌పిహెచ్ హై స్కూల్ సమీపాన, దుగ్గిరాల మండలం, పేరాకలపూడి గ్రామ పంచాయతీ, సర్వే నెం. 60-4, అస్సెస్‌మెంట్ నెం. 1174 యావదాస్తి. |
| 2 | LXVIJ00417-180051177 / LXMOHOF721-220613575 బాపనపల్లి సుబ్బారావు/ బాపనపల్లి వాణి | 13.11.2024 / Rs. 22,71,137/- (రూపాయలు ఇరవై రెండు లక్షల డెబ్బై ఒక్క వేల నూట ముప్పై ఏడు మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522503, మంగళగిరి, రామాలయం టెంపుల్, గుంటూరు జిల్లా, మంగళగిరి, డి.నెం. 5 378/బి, వార్డు నెం.5, ఆర్ఎస్ నెం.235 యావదాస్తి. |
| 3 | LXMOVIJAYW221-220611560/ నాగ బాబు మురళ/ వెంకటేశ్వరమ్మ మోరాల | 13.11.2024 / Rs. 11,40,161/- (రూపాయలు పదకొండు లక్షల నలభై వేల ఒక వంద అరవై ఒకటి మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522301, కొల్లూరు, చిలుమూరు గ్రామ పంచాయతీ, సర్వే నెం. 115-1, డోర్ నెం. 1-103 యావదాస్తి. |
| 4 | LXMOVIJAYW5223-240685031 / మమతా బత్తుల/ ప్రసాద్ బాబు పదర్తి | 13.11.2024 / Rs. 26,31,148/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల నూట నలభై ఎనిమిది మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 520003, హర్షపేట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పెజ్జోనిపేటలోని మున్సిపల్ వార్డు. నం. 16 ప్రస్తుత వార్డు నం. 48 రెవెన్యూ వార్డు. నం. 8 బ్లాక్ నం. 14 ఎన్‌టిఎస్ నం. 441 పాత అస్సెస్‌మెంట్ నం. 12769 కొత్త అస్సెస్‌మెంట్ నం. 104671 ప్రస్తుత అస్సెస్‌మెంట్ నం. 1073043072, వంగర సుందర్ రావు వీధి, డోర్ నెం. 17-23-75 యావదాస్తి. |
| 5 | LXMOVIJAYW5523-240689774 / తిరుమలరావు కొల్లాటి/ మణి కొల్లాటి | 18.11.2024 / Rs. 33,61,149/- (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై ఒక్క వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 520003, హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపాన, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, నందమూరి నగర్‌లోని సర్వే నెం. 13/2లో ఎస్ & బి టవర్స్, డోర్ నెం. 43-106/1 - 58 సమీపాన, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 306 యావదాస్తి. |
| 6 | LXMOVIJAYW5222-230644074/ ప్రసాద్ బేతపూడి/ రమా సుందరి బేతపూడి | 07.11.2024 / Rs. 18,55,995/- (రూపాయలు పద్దెనిమిది లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 521225, ల్యాంకో టౌన్‌షిప్ సమీపాన, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీలోని ఎల్.పి. నం. 19/1997 ప్లాట్. నం. 23 ఆర్.ఎస్. నం. 95/1, "శ్రీ లక్ష్మీ ఎన్‌క్లేవ్", 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2 యావదాస్తి. |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) MOHFL వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరని గమనించగలరు.
ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో MOHFL సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయరాదు. MOHFL అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ MOHFL వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడిగా చట్టపరమైన చర్యలను ప్రారంభించుటకు MOHFL కు హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద MOHFL కి లభించు అన్ని ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(లు) లను కోరడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద MOHFL వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను ఉల్లంఘించినచో సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ సం/-
తేది: 29.11.2024 అధీకృత అధికారి,
*ఒకవేళ అనువాదంలో ఏవైనా వ్యత్యాసములున్నచో, ఇంగ్లీష్ వర్షనే ప్రామాణికము. (మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)


## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు

### సాయంత్రం 6 తర్వాత పని చేయొద్దంటూ ఆదేశం - కార్యాలయాల్లోనే ఎక్కువ సమయం గడపవద్దంటూ సూచన



**అమరావతి:**ప్రభుత్వ ఉద్యోగులపై పని ఒత్తిడి, వివిధ శాఖల ఉద్యోగులు కార్యాలయాల్లోనే ఎక్కువ సమయం గడపాల్సి వస్తుండటంతో ముఖ్యమంత్రి వారి సమస్యల్ని పరిష్కరించాలని నిర్ణయించారు. సాయంత్రం 6 గంటల తర్వాత పనిచేయాల్సిన అవసరం లేదని ఇళ్లకు వెళ్లిపోవచ్చని ఉద్యోగులకు చంద్రబాబు సూచించారు. పని ఒత్తిడిలో పడి కుటుంబాల్ని నిర్లక్ష్యం చేస్తుండటం, ఆరోగ్యం పాడు చేసుకుంటున్న ఉద్యోగులకు చంద్రబాబు శుభవార్త వినిపించారు. రాష్ట్రంలో ఉద్యోగులు సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆఫీసు వదిలి ఇళ్లకు వెళ్లిపోవాలని చంద్రబాబు సలహా ఇచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు ఉద్యోగులకు ఈ సూచన చేశారు. ముఖ్యమంత్రి ప్రకటనను ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో ఉద్యోగులంతా స్మార్ట్ వర్క్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని వారికి సూచించారు. అలాగే తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. రాత్రి పొద్దుపోయే వరకు శాఖల వారీగా సమీక్షలు చేయడం, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల కోసం మిగిలిన ఉద్యోగులు కూడా సచివాలయంలో పడిగాపులు పడాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు, మంత్రులు స్థాయి ఉద్యోగులు వాహనాల్లో వెళ్లిపోయిన కిందిస్థాయి ఉద్యోగులు నివాసాలకు చేరుకోడానికి నానా పాట్లు పడాల్సి వస్తోంది. ఇక వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ఈ ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని శాఖల్లో ఉదయం వస్తే రాత్రి పొద్దుపోయిన తర్వాత ఇళ్లకు చేరుకోవాల్సి వస్తోంది. దీంతో ఉద్యోగులు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని వారికి చంద్రబాబు సూచించారు. గతంలో ఎక్కువ గంటలు ఆఫీసుల్లో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని చంద్రబాబు ఉద్యోగులకు గుర్తుచేశారు. ఇప్పుడు అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు ఉద్యోగులకు ఎక్కువ సమయం ఆఫీసుల్లోనే ఉండి పనిచేయాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. కాబట్టి సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరూ ఆఫీసుల్లో ఉండొద్దనేది తన విధానంగా వివరించారు.రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులతో పాటు ఏ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు అయినా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. అలాగే స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూడా ఉద్యోగులకు సూచించారు. ముఖ్యమంత్రి ప్రకటనకు అనుగుణంగా ఉద్యోగుల పనివేళలపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి ప్రకటన నేపథ్యంలో పనివేళలను ఖచ్చితంగా అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పని సరి

### సూపర్ సిక్స్ పథకాలకూ కార్డు ఉండాల్సిందే - ప్రతి ఒక్కరికీ సంక్రాంతిలోపు రేషన్ కార్డు



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంతకంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకు న్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ది పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది. ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాలన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్దిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేదీ వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది. ఇప్పటి వరకు రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వెనుక అర్థం ఏమిటంటే గతంలో సీఎంలుగా పని చేసిన వారి ఫోటోలను తొలగించి ..ఏపీ ప్రభుత్వ గుర్తింపు ఫోటోతో కార్డుల్లో కొత్తగా చేరిన సభ్యులు, లేదంటే లేని వ్యక్తుల పేర్లను తొలగించి అప్‌డేట్ చేయనుంది.

## జమ్మలమడుగులో ఉద్రిక్తత

కడప జిల్లా : జమ్మలమడుగులో నియోజక వర్గ పరిధిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. ఆర్టీపీపీ నుంచి ఫ్లైయాస్ పౌడర్ తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. రెండు రోజులుగా ఇరు వర్గల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. అటు తాడిపత్రి నుంచి జేసీ వర్గీయులు మళ్లీ వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా పోలీసు బలగాలు మోహరించాయి. అనంత పురం, కడప జిల్లా బోర్డర్ అయిన కొండాపురం మండలంలో చెక్ ఫోస్ట్ ఏర్పాటు చేశారు. ఆర్టీపీపీ నుండి ఫ్లయాస్ పౌడర్‌ను తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఆదినారాయణ వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. కాగా జేసీ దివాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి.. ఇద్దరూ కూటమి నేతలే కావడం విశేషం. జేసీ దివాకర్‌రెడ్డి తాడిపత్రికి చెందిన టీడీపీ నాయకుడు, ఆదినారాయణరెడ్డి బీజేపీ ఎమ్మెల్యే. వీళ్లిద్దరి మధ్య ఫ్లైయాష్ తరలింపునకు సంబంధించిన ఒప్పందంపై విభేదాలు తలెత్తాయి. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోకి ఆర్టీపీపీ వస్తుంది. దీంతో తమ నియోజకవర్గంలో ఏం జరిగినా తమ కనుసన్నల్లోనే జరగాలని ఆదినారాయణరెడ్డి భావిస్తున్నారు. అయితే తాడిపత్రి నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమలకు ఆర్టీపీపీ నుంచి జేసీ దివాకర్‌రెడ్డి వర్గీయుల వాహనాలు ఫ్లైయాష్ తరలిస్తున్నాయి. దీనిపై ఒప్పందం కుదరకపోవడంతో జేసీ దివాకర్‌రెడ్డి వాహనాల్ని ఆర్టీపీపీకి ఎట్టి పరిస్థితుల్లో రానివ్వకూడదని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పంతం పట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం జేసీ దివాకర్‌రెడ్డి వాహనాలు ఆర్టీపీపీకి వస్తున్నాయని తెలిసి, ఆర్టీపీపీ సమీపంలోని కలమల్ల వద్ద ఆదినారాయణరెడ్డి వర్గీయులు భారీగా మోహరించారు. వస్తే అడ్డుకోడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ బందోబస్తు ఏర్పాటు చేశారు. బూడిద తమ దగ్గర ఉంది కాబట్టి తమ వాహనాలతో తరలిస్తామని ఆదినారాయణరెడ్డి వర్గీయులు అంటున్నారు. కానీ తరలించేది తాడిపత్రికి కాబట్టి తమ వాహనాల్లోనే తీసుకువస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య పంచాయతీ పెరిగిపోయింది. దీంతో జేసీ వాహనాలు వస్తే అడ్డుకుని తీరుమామని ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అంటున్నారు.

## కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లా మద్యం దుకాణాల టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 60,90,00,000 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చి చేరింది. అయితే ఈ మద్యం అమ్మకాలకు సంబంధించి టెండర్ల ద్వారా లైసెన్సులు పొందిన వ్యాపారస్తుల మాత్రమే మద్యం అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. మరోవైపు కర్ణాటక బార్డర్ సమీప గ్రామాల్లో అక్రమ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. దీంతో గ్రామీణ ప్రాంతంలో తాగడానికి సరైన మంచి నీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతుందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు పక్కనే తుంగభద్ర నది ఉన్నా ఎన్నో దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతంలో తాగడానికి గుక్కెడు మంచినీళ్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్ల కోసం కిలోమీటర్ల మేర ప్రయాణించి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి కర్నూలు జిల్లాలో చాలా గ్రామాలకు ఏర్పడిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతంలో ఈ నీటి సమస్యను మాత్రం తీర్చలేక పోతున్నారన్నారు. కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుంది. దీని ద్వారా రోజంతా కష్టపడి నాలుగు రూపాయలు సంపాదిస్తే అదంతా మద్యానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇంట్లో మహిళలు వంటలు వండుకోవడానికి కూడా డబ్బులు మిగలడం లేదని సంపాదించినదంతా మగవారు మద్యానికి బానిసై డబ్బును మద్యానికి వెచ్చేస్తే మూడు పూటలా భోజనం చేసేందుకు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నేటికీ తలెత్తుతుందని శ్రీనివాస నగర మహిళలు వాపోయారు. వీటన్నింటికీ కారణం గ్రామీణ ప్రాంతంలో ఆక్రమంగా ఏర్పాటు అయ్యే ఈ బెల్ట్ షాపుల ద్వారానే ఏర్పడుతుందని కాబట్టి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో అదేవిధంగా అక్రమ మద్యాన్ని అమ్ముతున్నటువంటి వారిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో బెల్ట్ షాపులు లేకుండా అక్రమ మద్యాన్ని అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

## ఏపీలోని మరిన్నీ ఆలయాలకు దీప, ధూప నైనేద్యాలు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**తిరుమల:** ఏపీలోని మరిన్ని ఆలయాలకు ధూప, దీప నైవేద్యం కింద నిధులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే ఆలయాలకు ఇస్తున్న నిధులను రెన్యూవల్ చేశామని తెలిపారు. గురువారం తిరుమలలో మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రంగనాయకుల మండపంలో పండితులు వారిని శాలువలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. తిరుమల మఠాల అక్రమాలపై టీటీడీ పాలకమండలి దృష్టి సారించిందని తెలిపారు. తిరుమలలో నాలుగు మాసాల్లోనే చాలా మార్పు వచ్చిందని అన్నారు. భవిష్యత్‌లోను ఆలయాన్ని దర్శించి భక్తులకు సౌకర్యాల కల్పనను పరిశీలిస్తామన్నారు. ప్రస్తుతం ధూప,దీప నైవేద్యాలకు ఇస్తున్న రూ. 5వేలను , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 10 వేలకు పెంచి ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5,400 ఆలయాలకు ధూప, దీప నైవేద్యానికి నిధులు ఇస్తున్నామని వెల్లడించారు.



# గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టిన ఇసుక ర్యాంపులు

- ఇరు వర్గాలపై కేసులు నమోదు





**మణుగూరు నవంబర్ 28(నినాదం న్యూస్):** మణుగూరు సబ్ డివిజన్ పరిధి లో ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రాయి గూడెం ఇసుక ర్యాంపు, మణుగూరు మండలంలో సాంబాయిగూడెం చినరావి గూడెం ఇసుక ర్యాంపుల వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. ఇసుక ర్యాంపులు ఏజెన్సీ ప్రాంతం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పేరు మీద రాంపులను కేటాయించడం జరిగింది. ఇదే అదునుగా భావించిన ఇసుక బకాసురులు రంగంలోకి దిగి గిరిజనులను వారి అమాయకత్వాన్ని ఆస రాగా చేసుకుని, వారి పేరు మీద ఇసుకరాం పులు కొనసాగిస్తూ కోట్ల రూపా యలు అర్జి స్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్ట విరుద్ధంగా ఇసుక ర్యాం పులను నిర్వహిస్తూ, అక్రమ మార్గంలో ఇసుకను హైదరాబాద్ ప్రాంతానికి తరలిస్తూ ప్రభుత్వానికి వచ్చే కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వాహా చేస్తున్నారు. దీంతో గిరిజనుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందగా మారిపోయింది. గిరిజన సొసైటీల పేరుమీద ఇసుక ర్యాంపులను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వము గిరిజనుల పేరుతో గిరిజనేతరులు తన్నుకొనిపోవటం ఆనవాయితీగా మారింది. ఇసుక ర్యాంపుల సొసై టీలకు ఎంతో కొంత ముట్ట చెప్పి వాళ్ళని నోరు మూయించి ఇసుక బకాసురులు నిత్యం విజృంభిస్తూ కొన్ని వేల లారీల టన్నుల ఇసుకను అక్రమార్గంలో తరలిస్తుంటారు. ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలిసిన నోరు మెదపరు వారిపైచర్యలుతీసుకోరు. ఇదేమని ప్రశ్నించిన వారిపై ఎదురు దాడిని చేసేందుకు గిరిజను లను ఇసుక బకాసు రులు రెచ్చగొడుతూ ఉంటారు. ఇసుక సొసైటీలకు కేటాయించిన ఇసుక క్యూబిక్ మీటర్లను వదిలేసి వేల మీటర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఉంటారు. సంబంధిత అధికారులు అందరూ నోరు మెదపరు చర్యలు తీసుకోరు. అధికారు లందరికీ చేతులు తడుపుతూ అక్రమ మార్గం లో కోట్ల రూపాయలు అర్జిస్తున్నారు. ఇది ఇలా ఉంటే సొసైటీ పేరుతో ఉన్న గిరిజనులకు కొంత మంది గిరిజనేతరులు ఇసుక ర్యాంపులు దక్కని వారు ఇసుక రాంపులపై దాడి చేయడం అడ్డం వచ్చిన గిరిజనులపై దాడులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పినపాక మండలం చిన్న రావి గూడెం ఇసుక సొసైటీ గిరిజనులు మణుగూరు మండలం సాంబ య్య గూడెం ఇసుక సొసైటీ గిరిజనులకు మధ్య సిచ్చురేపి ఇసుక బకాసురులు కాలం గడుపుతున్నారు. అలాగే చినరావి గూడెం సొసైటీ సభ్యుల గిరిజనేతరులు దాడులు నిర్వహించడం ఇరువర్గాల మధ్య ఇసుక ర్యాంపులు చిచ్చు రేపుతున్నాయి. చిన్న రావి గూడెం ఇసుక ర్యాంపులో గిరిజనులు గిరిజనేత్రుల మధ్య చిచ్చు రేపిన వివాదం దాడులకు ఒకరిపై ఒకరు దిగారు. దీంతో ఇరువర్గాల వారు మణుగూరు పోలీస్ స్టేషన్లో ఎట్రాసిటీ కేసులు ఫిర్యాదు చేశారు. అలాగే సాంబయ్య గూడెం ఇసుక సొసైటీలో కూడా గిరిజనులకు మధ్య గిరిజనులు దాడులకు దిగడంతో అక్కడ కూడా వివాదం తారస్థా యికి చేరి పోలీస్ స్టేషన్ దాకా కేసులు రావటం విశేషం. ఇసుక సొసైటీ సభ్యులను అడ్డం పెట్టి ఇస్కాసురుల ఆకృత్యాలను పసిగట్టలేని గిరిజనులు వారి వలలో చిక్కుకొని వెలవెల లాడిపోతున్నారు. గిరిజన పేర్లతో ఇసుక ర్యాంపులు కేటా యించింది కేవలం సొసైటీ ద్వారా గిరిజనుల అభివృద్ధి కోసమే కానీ ఇసుక బకాసురులు కోట్ల రూపాయలు అర్జిస్తున్నారు. విషయం తెలిసిన అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని ఇసుక బకాసురులకు కొమ్ము కాస్తూ అధిక మొత్తంలో సొమ్మును కాజేస్తున్నారు. ఎక్కడలేని రాజకీయాలన్నీ ఇసుక రాంపులపై ఉపగ్రహ చానల్లోగా తిరగటం కలిసివచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుట్టినట్టు ఇసుక బకాసురులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గిరిజనులకు గిరిజనేతరులకు చిచ్చు పెట్టిన ఇసుక బకాసు రులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉన్నారు. సొసైటీల ద్వారా ప్రభుత్వ నుండి అనుమతులు తీసుకున్న గిరిజనుల పరిస్థితి ఇరు వర్గాల మధ్యలో ఆడ కత్తెరలో పోక చెక్కలాగ మారిపోయింది. అధికారులంతా ఇసుక బకాసురులకు వంత పాడుతూ పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణ వినబడుతు న్నాయి. ఇసుక రాంపులు మధ్య సిచ్చు రేపిన వివాదం గిరిజనులు గిరిజనేత రులు ప్రాణ త్యాగాలు కూడా చేయాల్సిన పరిస్థితి కనిపిస్తున్నాయని పలువురు ఆరోపి స్తున్నారు. గిరిజనుల ద్వారా ఇసుకరాం పులను దక్కించుకున్న ఇసుక బకాసురులు లక్షల రూపాయలు ఇసుక ర్యాంపులు వారికి అక్రమంగా కోట్ల రూపాయల అర్జిస్తున్నట్లు ఆరోపణలు పడుతున్నాయి. ఇసుక రాంపులు మధ్య లేచిన చిచ్చు ప్రాణాలు కూడా పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## విద్యార్థికి ఆర్థికసహాయం




**వైరా నవంబర్ 28 (నినాదం న్యూస్)** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆద్వర్యంలో వైరా బ్రాహ్మణపల్లి కి చెందిన బిడిఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న వరుణ్ శేఖర్ కు కాలేజ్ ఫీజ్ నిమిత్తం రూ.6 వేలను డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థికసహాయం తో అందించటం జరిగింది .ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికంగా వెనుక బడి వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను దాతలు ఆదుకోవాలి అని తెలిజేశారు. ఈకార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు ప్రెసిడెంట్ శ్రీకాంత్ తోటకుర సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## నాణ్యమైన వంటలు తయారు చేయాలి

- ఏటీడీవో జహీరుద్దీన్





**ఏన్కూర్, నవంబర్ 28 నినాదం న్యూస్):** వసతి గృహ సంక్షేమ అధికారులకు ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్స్ వంట సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం నందు వర్క్ షాప్ నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ మరియు నూతన పద్ధతుల్లో నాణ్యమైన రుచికరమైన వంటలు తయారు చేయుటకు మరియు పరిసరాల పరిశుభ్రత పాటించుటకు తీసుకోవలసిన జాగ్రతలను ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఏటీడీఓ జహీరుద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏన్కూర్ డాక్టర్ బి.రాములు పాల్గొని వారికి సూచన చేశారు.వర్క్ షాప్ ఉద్దేశించి వారు మాట్లాడుతూ వంటగది, డ్రైనేజ్, మరుగుదొడ్లు ప్రాంగణంలో బ్లీచింగ్, ఫినాయిల్, యాసిడ్లను ఉపయోగిం చాలని, బయట తినుబండారాలు, తల్లిదండ్రుల నుండి వండిన ఆహారాన్ని హాస్టల్స్లో అనుమతించవద్దని సూచించారు.స్టోరేజ్ లో నిల్వఉన్న ఆహార పదార్థాలను వారానికి మూడుసార్లు క్లీన్ చేయాలని, కూరగాయలు ఎక్కువ రోజులు నిల్వ చేయరాదని, వంట సిబ్బంది తప్పనిసరిగా అప్రాన్లు, హెడ్ క్యాప్, గ్లోవ్స్ ధరించా లన్నారు. బియ్యం ఉండేటప్పుడు అప్రమత్తంగా ఉండి తెల్లటి పురుగులు, మట్టి రేణువులను ఒకరోజు ముందే శుభ్రం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు రమేష్ వెంకటరమణ ధర్మ శ్రీనివాస్ యన్.శ్రీనివాసరావు వాడెన్స్ హెచ్ డబ్ల్యూఓలు బి.రవి, బి.నెహ్రూ, నరసింహారావు, వసంత, నరసింహారావు, అపర్ణ, వీరన్న, వెంకటేశ్వర్లు, జనార్దన్ రావు, డియస్. నాగేశ్వరరావు, శ్యామల, సింగ్యా, జె.నాగేశ్వరరావు, రమేష్, ఉషశ్రీ మరియు వైరా పరిధిలోని పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- వృత్తి శిక్షణా కేంద్రాలను సందర్శించిన డీఐఈవో రవిబాబు



**కారేపల్లి నవంబర్ 28 నినాదం న్యూస్:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్య విద్యార్థులకు వివిధ అంశాలలో వృత్తి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆ శిక్షణా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు గురువారం సందర్శించారు. ఎంఈ, ఏఅండ్టీ, ఎంపీహెచ్డబ్ల్యూ బ్రాంచ్ విద్యార్థులకు కారేపల్లి సహకార సంఘం, ప్రభుత్వం ఆసుపత్రి, వైడిరగ్ షాపులలో శిక్షణా ఇస్తున్నారు. ఆ వృత్తి శిక్షణా కేంద్రాలను సందర్శించిన డీఐఈవో విద్యార్థులు, శిక్షకులతో మాట్లాడారు. శిక్షణా సమయంలో నేర్చుకుంటున్న పనిపై సమగ్రంగా వివరాలు సేకరించుకోవాలన్నారు. వృత్తి శిక్షణా భవిష్యత్తుకు పునాది వంటిదని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేర్చుకున్న ప్రతి అంశాన్ని రికార్డురూపంలో భద్రపర్చుకోవాలని సూచించారు. విద్యాతోపాటు క్రమశిక్షణ, అనకువ, ఎదుటివారికి గౌరవించే తత్వంతో ముందుకు పోగల్గుతారన్నారు. మన నడవడికను బట్టి మన కేరియర్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల పట్ల తీసుకుంటున్న శ్రద్ధపై వృత్తి విద్యా ఆధ్యాపకులను అభినందించారు.కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ విజయ్కుమారి, అధ్యాపకులు వనిత, యాకూబ్పాష, శిక్షకులు ముండ్ల సురేష్, కేతిమళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు

## విస్తృతంగా నిర్వహించాలి

- ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి
- డ్రగ్స్ నియంత్రణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, నవంబర్ 28( నినాదం న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.సమీక్ష లో అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యూ.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, పట్టుదలే విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి

క్రీడా దుస్తులు పంపిణీలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి





**పినపాక, నవంబర్ 28 (నినాదం న్యూస్):** దేశ భవిష్యత్తును తరగతి గదులే నిర్ణయిస్తాయి అన్న మహానుభావుల సాక్షిగా క్రమశిక్షణ పట్టుదలే విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయి కి చేరుస్తాయని, ఉజ్వలమైన భవిష్యత్తును అందిస్తాయని పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి అన్నారు. గురువారం మండలం లోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఆర్ ఐ కంది విశ్వ భరత్ రెడ్డి , ఐ ఆర్ ఎస్ రాయ వెంకటేశ్వర రెడ్డిలు వితరణగా అందించిన 150 మంది విద్యార్థుల క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ ఎం కొమరం నాగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి పినపాక తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు ముక్కు కేశి రెడ్డి, వుడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, తోట గంగాధర్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయి లో ఐ ఆర్ ఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ట్రిపుల్ ఐటీ, సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా, ఎన్ ఆర్ ఐ లుగా, రాజకీయ నాయకులుగా, పాత్రికేయులుగా పాఠశాల, గ్రామ పేరు ప్రతిష్టలను ఖండాంతరాలు దాటించారు అన్నారు. వారి స్ఫూర్తి తో ఇప్పుడున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2024 - 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి రూ 10 వేలు, ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన గంట రవీందర్ రెడ్డి రూ 5 వేలు నగదు బహుమతులుగా అందజేస్తామని ప్రకటించారు. ఎస్ ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నడవడిక చక్క దిద్దుకోవాలని , క్రమశిక్షణ పట్టుదలతో, ఉన్నతమైన వ్యక్తిత్వం పెంపొందించుకుంటే గొప్ప భవిష్యత్తు వుంటుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి, పెరిగితే పిల్లలు ప్రయోజకులవుతారని పినపాక తహసిల్దార్ నరేష్ అన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎస్ ఐ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు ముక్కు కేశి రెడ్డి, ఉడుముల లక్ష్మా రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట గంగాధర్, పీ డీ వీరన్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో జ్యోతిరావ్ పూలే జయంతి



**కారేపల్లి నవంబర్ 28 నినాదం న్యూస్:** కారేపల్లి మండలం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో గురువారం మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జ్యోతీరావ్ పూలే వేషాదా రణతో అలరించారు. పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కరణకు పూలే ఎంతో కృషి చేశారన్నారు. అంటరానితనం, వితంతువులకు వివాహం, వెట్టిచారికి, మహిళ వివక్షతపై పోరాడారన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా అందించిన ఉద్దీపకము పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు డి.బిక్ష, బి.వెంకటేష్, ఎం.రాంబాబు, డీ.తార, సీహెచ్.వెంకటేశ్వర్లు, జీ.వెంకన్న, ఎం.శివ, ఏఎన్ఎం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో కారేపల్లి విద్యార్థుల ప్రతిభ



**కారేపల్లి నవంబర్ 28 నినాదం న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో కారేపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. గురువారం ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలో కారేపల్లి హైస్కూల్కు చెందిన మాలోత్ చక్రధర్, కల్లేపల్లి లాస్య, వాంకుడోత్ ప్రవళిక మూడోవ స్థానాన్ని పొందారు. వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవో జయరాజు అభినందించారు. విద్యతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలు, క్రీడలలో రాణించాలని ఎంఈవో ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం కే.శ్రీనివాస్, జనవిజ్ఞానవేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర గోదావరి తీరంలో శివలింగాకృతి

- శివనామస్మరణంతో మారుమోగుతున్న ఆలయం
- అయ్యప్ప భక్తులు నిత్యం ధూప దీప నైవేద్యాలు






**మణుగూరు నవంబర్ 28( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న శివాలయంలో అద్భుతం జరిగింది. ఆలయ ప్రాంగణంలో 500 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న ఇప్ప చెట్టు తన సహజ తత్వాన్ని కోల్పోయి, చెట్టు మోడు భారీ శివలింగ ఆకారంలో తన ఆకృతి రూపాన్ని సంతరించుకుంది. ఈ ప్రక్రియ పవిత్ర కార్తీక మాసంలో చెట్టు రూపంలో శివలింగాలు ప్రత్యక్షమవడం పలువురిని ఆశ్చర్యాన్ని గురిచేసింది. పరమశివుడు రూపాలు 25 అందులో ఇదో ఒక రూపం అని ఇక్కడ పూజారులు భక్తులు విశ్వసిస్తున్నారు. ఎప్పుడూ లేని శివుడి ప్రత్యక్ష రూపము గోదావరి నది తీరాన ఉన్న శివాలయంలో ఆకృత్యాన్నిసంతరించుకోవడం భక్తులను ఆశ్చర్యపరుస్తుంది. అసలే కార్తీకమాసం కావడంతో పవిత్ర గోదావరి తీరంలో భక్తులు నిత్యం పుణ్య స్థానాలు ఆచరిస్తూ ఆలయంలో ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరుగుతూ ఉంటుంది. శివరూపాలలో అనంత రూపాలు ఉంటాయి, ఇందులో అనేక రూపాలు కలిగి ఉండటం శివుడు ప్రత్యేకత. ఇటువంటి రూపాలు అర్చకులకు వీలుగా ఆగమ శాస్త్రాలు ప్రకారం అతి ముఖ్యమైనవి 60 రూపాలు ఉంటాయి. ఇందులో పరమశివుడు పంచకృతాలు అంటే సృష్టి స్థితి సంహార తిరోగమన అనుగ్రహం రూపాలు ఉన్నట్లు భక్తులు విశ్వసిస్తారు. ఈ రూపాలలో పరవశివుడి రూపాలు ఒకటై ఉండవచ్చని శివ భక్తులు అత్యంత విశ్వసనీయంగా ప్రకటిస్తున్నారు. ప్రతినిత్యం శివనామహోత్సవం జరిగే ఆలయాల్లో కూడా శివుడు రూపలను ఆగమ శాస్త్రాల ద్వారా వేద పండితులు భక్తులకు వివరిస్తారు. కానీ కొండాయిగూడెం పవిత్ర గోదావరి నది తీరంలో ఉన్న శివాలయంలో ఇటువంటి రూపాలు ప్రత్యక్షమవడం ఆశ్చర్యాన్ని గుర్తు చేస్తుంది. శివుడికి అత్యంత ఇష్టమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివ రూపాన్ని ఇప్ప చెట్టు రూపంలో ఇక్కడ ప్రత్యక్షమవుటం స్థానికుల పుణ్యఫలమైనని పలువురు విశ్వసిస్తున్నారు. గోదావరి పొంగి పొర్లిన శివాలయంలోకి ఒక్క చుక్క నీరు రాకుండా ఉండటమే ఇక్కడ ప్రత్యేకత. స్థానిక భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పవిత్ర గోదావరిలో స్థానాలను ఆచరించి శివాలయంలో భక్తి శ్రద్ధలతో పూజల ఆచరించడం ఇక్కడ ప్రత్యేకత. శివరూపం ఒక చెట్టు రూపంలో ఇక్కడ ప్రత్యక్షం కావడం కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులు నిత్యం ధూప దీప నైవేద్యాలతో పూజల నిర్వహిస్తున్నారు. శుక్రవారం 1000 మందితో ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులు పడిపూజలు నిర్వహించేందుకు ఏర్పాటులను చేస్తున్నారు. దీంతో శివాలయం శివ నామ స్మరణంతో అయ్యప్ప స్వామి శరణంతో మారు మోగిపోతుంది. ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాల్లో అనేక ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్య స్థానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహిస్తారు స్థానిక భక్తులు శివాలయంలో పూజలు నిర్వహిస్తూ ఈ ప్రాంతంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శివుడికి తమ మొర వినిపిస్తారు. ఇక్కడ పవిత్ర గోదావరి తీరంలో మత్స్యకారులు నిత్యం చేపల వేటకు వెళుతూ శివాలయంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీ.

## కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం,నవంబర్ 28(నినాదం న్యూస్ )** రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం.. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించు కుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థులు ఎంపిక



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.రవి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహించగా రన్నింగ్ విభాగంలో అండర్ 12లో ఎ. అంజి కుమార్. అండర్ 10 విభాగంలో ఎ. వర్షిత్, 300 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక్కైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కోఆర్డినేటర్ ఎం .శంకర్ పాఠశాల పిఈటి పోడేటి రాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మోడల్ స్కూల్ తనిఖీ చేసిన ఎంఈఓ...



**మహాముత్తారం, నవంబర్ 28 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దోబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్ ను గురువారం మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగదిని పరిశీలించి బియ్యం నిల్వలను కూరగాయలు, వివిధ వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సరుకుల నాణ్యత, ఆహారం నాణ్యత లోపంతో అనేకమంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. వంట చేసే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రుచికరమైన భోజనం అందించాలని పురుగులు లేకుండా చూసుకోవాలని, తాజా ఆకుకూరలు కూరగాయలను విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాల ర్యాలీని విజయవంతం చేయాలి

**- కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. గురువారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ ప్రారంభమై డిఎల్ఆర్ గార్డెన్ చేరుకొని రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళారూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎం పి ఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎం పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**



వైద్య ఆరోగ్య శాఖలోపనిచేసే సెకండ్ ఏఎన్ఎం పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపాల రవీందర్ అన్నారు, గురువారం సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై డియంఅండ్హెచ్ఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 29న నిర్వహించే పరీక్షలకు గతంలో విడుదల చేసిన 1931, పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలని కోరారు. వయసు రీత్యా అవకాశం లేని రెండవ ఏఎన్ఎంల కు 10,లక్షల రూపాయలు లైఫ్ టైం గ్రాట్యుటీ కింద రిటైర్డ్ మెంట్ సమయంలో ఇవ్వాలని, పరీక్ష రాసినా కూడా ఉద్యోగం పొందలేని సెకండ్ ఏఎన్ఎంలకు ఫలితాల అనంతరం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు , పరీక్ష సిలబస్ లో చేసే వర్క్ ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలని, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, పిహెచ్ సిలలో ఏఎన్ఎంలను ఓపీ డ్యూటీలు చేయిస్తున్నారన్నారు. ప్రతీ పిహెచ్ సిలలో ఒక ఓపి ఎఎన్యం ఉండేలా ఏర్పాటు చేసి తద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు పి సరోజన,కోడి సుజాత, కొమురం సుజాత, సంపూర్ణ, లక్ష్మి, స్వప్న, శోభారాణి పావణి, భాగ్య , ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అజీజ్ ఖాన్





**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):**
ప్రపంచంలో మేధావులను తయారు చేసే వారధిగా గ్రంథాలయాలు ఉన్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులతో సమానమని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్నారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మహమ్మద్ అజీజ్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం ప్రమాణ స్వీకారోత్సవానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ హాజరై అజీజ్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ... ప్రపంచంలో మేధావులను తయారు చేసే వారధిగా గ్రంథాలయలు ఉన్నాయన్నారు. ప్రస్తుత ఇంటర్నెట్ కాలంలో గ్రంథాలయాలకు ఆదరణ కరువైందని, నూతన చైర్మన్‌గా ఎన్నికైన అజీజ్ ఖాన్ గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలంగా సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత గంజాయి, డ్రగ్స్ పై

# ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యాలి

- నిషేధిత గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యాలి
- అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశం
- భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 28 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పి దిశానిర్దశం చేశారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల విచారణను త్వరగా పూర్తిచేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి, సొత్తును రాబట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలకు విరుద్ద%శీ%గా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# జ్యోతీరావు పూలే సేవలు మరవలేనివి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**
అన్ని వర్గాల విద్యాభివృద్ధికి తోడ్పాటునందించిన మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.గురువారం మహత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్బంగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జ్యోతీరావుపూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యుదయవాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికై పాటు పడిన ఆదర్శప్రాయుడు, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతీరావుపూలే అన్నారు, 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని కొనియాడారు. అనంతరం ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమం పై పట్టణ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలే

- ప్రజలతో సత్సంబంధాలను కల్గి ఉండాలే
- రోడ్డు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ డా, శబరీష్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
మారుమూల అటవీ ప్రాంతంతో పాటు సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లాలో మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ డా, శబరీష్ అన్నారు. గురువారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ మాసంలో నమోదైన కేసుల వివరాలు పరిశీలించారు.మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగతున్న ప్రాంతాలలో సూచిక బోర్డ్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు ద్వారా ప్రమాదాలు నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు, వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ, మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అమ్మిన, తరలించే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తయారయ్యేందుకు తగిన కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, సీఐలు శంకర్, రవీందర్. శ్రీనివాస్ ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్, సిసిఎస్ సిఐ రమేష్, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సతీష్, కమలాకర్, శ్రీకాంత్ రెడ్డి, తాజుద్దీన్, సురేశ్, హరీష్, కృష్ణ ప్రసాద్, తిరుపతి, వెంకటేష్, డిసిఆర్బి ఎస్ఐ జగదీష్ పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం



చింతపల్లి, నవంబర్ 28(నినాదం న్యూస్)
మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.పాఠశాలలోని మౌలిక సదుపాయాల విషయమై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు .విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్ ,మాజి ఎంపీటీసీ సదానందం,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**కాటారం నవంబర్ 28 నినాదం న్యూస్ :**
కాటారం మండలం ధన్వాడ గ్రామంలో స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్లు లను శంకరంపల్లి వాసి డాక్టర్ అంగజాల కిషోర్ సహకారముతో అందచేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ శంకరపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు గా విద్యార్థులు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని , విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు అని దేశాభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావాలని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు.విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. గ్రామస్తులు కొండ్రు శివ, బోడ శ్రీధర్, చిటురి రాజేష్ ,గొనె మహేష్ ,రాజునాయక్ ,రెడ్డిపల్లి రవి, విడిదినేని ప్రభుదేవా, ఆకుల చంటి,పాఠశాల సిబ్బంది స్వయంకృషి సభ్యులు హైమద్ ,శేఖర్, రవి రాజశేఖర్ పాల్గొన్నారు.


## దేవరకొండ డిపో ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలు



**చింతపల్లి ,నవంబర్ 28 (నినాదం న్యూస్):**
దేవరకొండ ఆర్టీసీ డిపోలో కార్తీక మాసం సందర్భంగా డిపో కార్మికులకు, ఉద్యోగులకు గురువారం వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు, ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్మికులకు నెలవారి ప్రగతి చక్ర అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం సంస్థ ఉద్యోగులకు, కార్మికులకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం సంస్థ ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమన్నారు. మహాలక్ష్మి స్కీంను విజయవంతంగా కొనసాగడంలో కార్మికుల పాత్ర ఎంతో ఉందని ప్రశంసించారు. దసరా, దీపావళి, తదితర పండుగల సందర్భంగా మెరుగైన ఫలితాలతో డిపోను ప్రథమ స్థానంలో నిలపడం సంతోషించదగ్గ విషయమని ఆయన అభినందించారు. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని ఈ నెల 29న కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్లు సమద్, పాపరాజు , ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వనభోజన కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

## మహిళా సాధికారత సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

**చింతపల్లి ,నవంబర్ 28 ( నినాదం న్యూస్) :**



మహిళా సాధికారత సాధిం చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. డ్వాక్రా మహిళలకు రెండు మూడు రోజులలో చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థికంగా సహకారం అందించడము జరుగుతుందని అన్నారు. ప్రభుత్వము ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల గాను ఉచిత విద్యుత్ పంపిణీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పంపిణీ చేస్తున్నామని తెలిపారు. త్వరలో మిగిలిపోయిన రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కళ్యాణ్ లక్ష్మి ,షాది ముబారక్ పథకాల లబ్ధి కోసం దళారులను ఆశ్రయించరాదని ఆయన సూచించారు. మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా
- గ్రంథాలయంలో నెల రోజులపాటు మధ్యాహ్న భోజనం అందిస్తానని వెల్లడి
- నిజామాబాద్‌లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు. చదువుకున్న ప్రతి–ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు. యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు.విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులా?


- గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్ అప్రజాస్వామికం
- విద్యార్థులు చనిపోయిన స్పందించరా.. ?
- ప్రభుత్వంపై మండిపడ్డ బీఆర్ఎస్వీ నేత ఆవుల తిరుపతి



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు చనిపోతున్న ప్రభుత్వ పట్టించుకోవడంలేదని న్యాయస్థానాలు మందలించిన ప్రభుత్వంలో చలనం లేదని ఇదేమిటి అని ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఆవుల తిరుపతి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులపై చర్యలు తీసుకునే ధైర్యం లేక విద్యార్థులు చని పోతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు వివిధ పోలీస్టేషన్ల చుట్టూ తిప్పడం హేయమైన చర్యని ఆయన అన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లేదని గురుకులాలలో చదువుకుంటున్న విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని మృత్యువాత పడుతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఉద్యమ పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అక్రమ అరెస్టుల తో ఉద్యమకారులను ఆపలేరని ఆయన తెలిపారు. ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థుల మరణాలను ఆపాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## రైతు సేవలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్

- రైతులందరూ రైతు పండుగను ఆనందంగా జరుపుకోవాలి
- ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం



**జమ్మికుంట,నవంబర్ 28(నినాదం న్యూస్) :** ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ యార్డ్ గా పేరొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి ఉత్పత్తులను అధిక ధరలకు క్రయవిక్రయాలు జరుపుతూ తెలంగాణలోని అన్ని మార్కెట్ యార్డులలో కంటే ఎక్కువ సదుపాయాలను కల్పిస్తూ రైతులకు అందుబాటులో ఉంటున్నామని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు పండుగ మన కార్యక్రమం సందర్భంగా గురువారం జమ్మికుంట మార్కెట్ యార్డ్ లోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,జమ్మికుంట మార్కెట్ యార్డ్ కు కరీంనగర్ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను అధిక మొత్తంలో జమ్మికుంట మార్కెట్ యార్డుకు తరలిస్తుంటారని ఆ క్రమంలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జమ్మికుంట మార్కెట్ యార్డ్ సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రైతులకు ఎల్లవేళలా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారని అన్నారు .

**గణనీయంగా పెరిగిన మార్కెట్ ఆదాయం..**

జమ్మికుంట మార్కెట్ ఆదాయం గతంతో పోల్చుకుంటే 2023 24 సంవత్సరంలో గణనీయంగా పెరిగిందని దీనికి సహకరించిన రైతు సోదరులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .అలాగే రైతులందరూ నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ ద్వారా క్రయవిక్రయాలు చేసినట్లయితే అధిక ధరలు పొందే వీలు కలుగుతుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ,వ్యవసాయ శాఖకు ఎక్కువ మొత్తంలో లాభాలు చేకూరుతాయని అన్నారు . 75 సంవత్సరాల చరిత్ర కలిగిన మార్కెట్ కమిటీకి తొలిసారి ఒక దళిత మహిళను చైర్మన్ గా నియమించడం పట్ల ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డులో రైతులకు మద్దతు ధర కల్పించడంలో సఫలీకృతమైనట్లు ఆయన తెలిపారు. రైతులు కూడా తాము మార్కెట్కు తీసుకువచ్చే సరుకులను నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు.

## ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు ఉపయోగించుకోవాలి

- వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ ఫర్హానుద్దిన్



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం లోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాచనపల్లి గ్రామములో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్తుల కి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 6 గురు జ్వర పీడితులకు ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేశారు. 5 గురు జ్వర పీడితుల కు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించినట్లు డాక్టర్ తెలిపారు. అదేవిధంగా పాపక్కపల్లి గ్రామములో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 69 మంది గ్రామస్తుల కి మందులు పంపిణీ చేశారు. ముగ్గురికి జ్వర పీడితుల కి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ రెండు గ్రామాలలో వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రమిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా డాక్టర్ వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ , అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సావిత్రి, రమ , పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన వారోత్సవాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష

- వార్డులలో పనులు పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయజ్





**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తోమున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 % శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తా

- ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరుకై ప్రత్యేక శ్రద్ధ
- రియింబర్స్‌మెంట్ విడుదలకు కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఓటు అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా బైంసాలోని వివిధ గ్రామాలలో ఉన్న పట్టు బద్రులను కలిసి ఓటు పై అవగాహన కల్పించి మద్దతు కోరడం జరిగింది.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతు, మాహాత్మా గాంది కంటే పూర్వమే మాహాత్మ గా పిలువబడ్డ సామాజిక ఉద్యమకారుడు మాహాత్మా జ్యోతీరావు పూలే సంపద, కీర్తి, వైభవోపేతమైన జీవితం ఇవేవీ మానవతకు సార్ధకత కలిగించేవి కావు సొంతానికి బతికే మానవమాత్రులు అనేకమంది ఉంటరు బహు కొద్దిమందే సమాజం కోసం బతుకుతరని ఆలా బ్రతికిన వారిలో పూలే ఒక్కరిని అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరుకై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ట్రస్మ టౌన్ ప్రెసిడెంట్ అయ్యన్న గారి శ్రీధర్, ట్రస్మ టౌన్ జనరల్ సెక్రెటరీ జి.శ్యాం ప్రకాష్, మస్తాక్ జావిద్, శ్రీనివాసరెడ్డి,రాజు, ముత్యం రెడ్డి, శ్రీనివాస్, సునీల్ ప్రైవేట్ స్కూల్స్ యజమనులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను తీర్చే బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉంది



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ఎన్నికలు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ ల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలురీ శ్రీనివాస్ రావు కార్యదర్శి సత్యనారాయణ ఎలక్షన్ ఆఫీసర్ జగన్మోహన్ రావు అధ్యక్షతన ఏకగ్రీవంగా కరీంనగర్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఎన్నికలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన గెజిటెడ్ ఆఫీసర్లు హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోని సమస్యలను తీర్చే బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉందని అదేవిధంగా సిపిఎస్ లాంటి గుదిబండను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అదేవిధంగా ఒకటవ తారీఖున జీతం ఇస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉద్యోగుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఎయివోలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీ సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పిలిచి తగురీతిలో పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగింది హెల్త్ కార్డుల విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకొని ఉద్యోగులకు ఉద్యోగ కుటుంబాలకు సహాయం చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా జ్యోతిబాపులే వర్ధంతి సందర్భంగా నాయకులు వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శిగా ఏ.అరవింద్ రెడ్డి కోశాధికారిగా నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, వివిధ హోదాల్లో ఉన్న టీజీవో నాయకులు రామకృష్ణ గౌడ్, శ్యామ్ పరమేశ్వర్ రెడ్డి, రవికుమార్, మామిడి రమేష్, సమర్సేన్ శ్రీనివాస్ రెడ్డి, లింగా రెడ్డి, విష్ణువర్ధన్, లక్ష్మి నరసింహ రావు, గడ్డం సుధాకర్, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్,రాజేష్, భరద్వాజ్ కరుణాకర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి శంకర్, టీఎన్జీవోలు పాల్గొన్నారు.

## హక్కుల పోరాట యోధుడు జ్యోతీరావు పూలే

- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్తమైనదని ఆయన పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువ రించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు పూలే విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

## జమ్మికుంటలో సామాజిక తనిఖీ సదస్సు



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 విడత సామాజిక తనిఖీ కోఆర్డినేషన్ సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో భీమేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. జమ్మికుంట మండలం లో 01.04.2023 నుండి 31.03.2024 వరకు జరిగిన పనుల పై 15 వ విడత సామాజిక తనిఖీ చేపట్టారు. ఈ సమావేశం లో సామాజిక తనిఖీ ఏ విధంగా చేయడం జరుగుతుందో వివరించారు. జరిగిన పనుల యొక్క రికార్డ్స్ తనిఖీ బృందంనకు అప్పగించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశం లో ఇంచార్జ్ ఎంపీఓ, ఏపీవో లక్ష్మణ్, ఎస్ఆర్పి సుశీల, పంచాయితీ కార్యదర్శులు, టి ఏ ఎస్ లు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్, కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై రవి లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ కరువు

- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్ హాస్టల్స్ తో పాటు గురుకులాల హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులు తినే ఆహారం పై సంబంధిత శాఖ అధికారులతో పాటు వార్డెన్ల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆరోపించారు. హుజురాబాద్ పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు తినే ఆహారం సరిగా లేక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన విద్యార్థులతోపాటు గురుకులాల్లో విద్యార్థులు కూడా అస్వస్థతకు గురై చనిపోవడం జరిగిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ల తోపాటు శాఖాపరమైన అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పది లక్షల చొప్పున నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని నిర్లక్ష్యం వహించిన హాస్టల్ బాధ్యుల పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేయాలని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, కుక్కమూడి రాజేష్ కుమార్, భొనగిరి వెంకటేష్, ఆడికే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కారు, ఆటో ఢీ.. పలువురికి గాయాలు



**వెల్గటూర్, నవంబర్28(నినాదం న్యూస్):** మండలంలోని స్థంబంపల్లి బోర్ల సమీపంలో కారు,ఆటో ఎదురెదురుగా ఢీ కొట్టడంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పలువురు వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గ్రామం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చారు.మొక్కులు పూర్తై తిరిగి ఇంటికి వెళ్తుండగా స్థంభం పల్లి బోర్ల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది.ప్రమాద తీవ్రతకు ఆటో లో ప్రయాణిస్తున్న ఇందారపు కిరణ్(32), మేడి శ్రీధర్(31), మేడి సతీష్(33),గోపతి కిషోర్(32) లకు తీవ్ర గాయాలయ్యాయి.కారులో ప్రయాణిస్తున్న పలువురి మహిళలకు కూడా స్వల్ప గాయాలైనట్లు సమాచారం.ఘటనా స్థలికి చేరుకున్న ఎస్ఐ ఉమా సాగర్ క్షతగాత్రులను అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు.కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని ఘటన పై దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే కమిటీ మాజీ చైర్మన్ సందేల వెంకన్న ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలంకరణ చేసి కొవ్వొత్తులత ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా బాలికల అభ్యున్నతి కొరకు పాఠశాలను ప్రారంభించిన ఘనత జ్యోతిబాపూలేకు దక్కుతుందని తాను స్థాపించిన సత్యశోధన సంస్థ ద్వారా కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో పోరాటాలు చేసి తాను రచించిన గులాం గిరి ద్వారా బ్రాహ్మణ అగ్రవర్ణాల యొక్క పెత్తనాన్ని ఎదిరించడమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసింది మనువాదం కాదు నీతి నిజాయితీతో ముందుకు నడిపించే మానవతావాదము కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆనాడే నొక్కి చెప్పినటువంటి మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని తెలిపినారు కార్యక్రమంలో మేకల మొగిలయ్య బత్తుల మనోజ్ రామ్ సారయ్య బి వెంకట్ రెడ్డి పసుల స్వామి రామ్ రాజేశ్వర్ న్యాయవాది తిరుపతి చిలుకామారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి వరకు మేల్కొంటున్నారా?

### -నిద్ర తగ్గితే ఎంత డేంజరో తెలుసా?

అర్ధరాత్రి వరకు మేల్కొన్నప్పుడే మన శరీరంలో పలు ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటాయి. రాత్రి సరైన నిద్ర లేకపోవడం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దీని ప్రభావం శారీరక, మానసిక ఆరోగ్యం మీద చూపుతుంది. అర్ధరాత్రి వరకు మేల్కొనడం వల్ల కలిగే ప్రధాన మార్పులు ఈ విధంగా ఉంటాయి: 1. జీర్ణవ్యవస్థపై ప్రభావం రాత్రి మేల్కొన్నప్పుడు ఆకలి పెరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో ఎక్కువగా చెడు ఆహారాలు తీసుకునే ప్రమాదం ఉంది, ఇది జీర్ణవ్యవస్థ సమస్యలకు దారితీస్తుంది. మితిమీరిన కేలరీల వల్ల శరీర బరువు పెరగడం లేదా పొట్ట వద్ద కొవ్వు పెరగడం జరుగుతుంది. "ఆడవాళ్లు వేగంగా బరువు ఎందుకు పెరుగుతారో తెలుసా?" 2. మెదడు పనితీరులో మందగింపు రాత్రి పూట నిద్ర లేకపోవడం మెదడు పనితీరును తగ్గిస్తుంది. నిర్ణయాలు తీసుకోవడంలో సమస్యలు ఎదురవ్వడం, మతిమరుపు, ఏకాగ్రత లోపం లాంటి సమస్యలు కలుగుతాయి. ఇది దీర్ఘకాలంలో మానసిక ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుంది. 3. హార్మోన్ల అసమతుల్యత రాత్రిపూట మేల్కొనడం మెలటోనిన్ , కార్టిసాల్ హార్మోన్ల విడుదలలో అంతరాయం కలిగిస్తుంది. మెలటోనిన్ నిద్రలో ముఖ్యమైన హార్మోన్, ఇది సమతుల్యంగా ఉత్పత్తి కాకపోతే నిద్రలేమి సమస్యలు తలెత్తుతాయి. కార్టిసాల్ పెరిగినప్పుడు ఒత్తిడి స్థాయిలు అధికమవుతాయి. 4. రోగనిరోధక శక్తి తగ్గడం రాత్రిపూట నిద్ర అందకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుంది. రోగాలను ఎదుర్కోవడంలో శరీరం బలహీనపడుతుంది. ఇది తరచూ జలుబు, దగ్గు వంటి సమస్యలకు దారితీస్తుంది. నిద్ర లేమి వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి, ఆకలి పెరిగి ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. "అశ్వగంధతో శారీరక, మానసిక శక్తి రెట్టింపు.. మగవారు తీసుకుంటే మాత్రం మాములుగా ఉండదు!" %ూశీషవతీవs దీఎ% 5. గుండె ఆరోగ్యంపై ప్రభావం రాత్రి నిద్రను తప్పించుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులకు అవకాశాలు పెరుగుతాయి. అధిక రక్తపోటు, గుండె తడుపు సమస్యలు వంటి సమస్యలకు ఇది కారణమవుతుంది. 6. వృద్ధాప్య లక్షణాలు సరిగా నిద్రించకపోతే చర్మం మీద నలుపు చారలు, వృద్ధాప్య లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. ఈ పరిస్థితి చర్మ కాంతిని తగ్గించి, ఆరోగ్యమైన గ్లో తగ్గిస్తుంది. నిద్ర అనేది శరీరం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకమైనది. రాత్రి నిద్ర వేళలు సరిగ్గా పాటించడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. కనీసం 7-8 గంటల నిద్ర అవసరం. అర్ధరాత్రి వరకు మేల్కొనకుండా ఆరోగ్యకరమైన నిద్ర అలవాటు చేసుకోవడం శ్రేయస్కరం. ఈ సమస్యలను నివారించేందుకు నిద్ర సమయాన్ని క్రమబద్ధీకరించుకోవడం, రాత్రి ఆలస్యంగా కెఫైన్ లేదా పంచదార అధికంగా కలిగిన ఆహారాలను తీసుకోకపోవడం మంచిది.

అవని



## సీతాఫలాలు వీళ్లు అస్సలే తినొద్దు...డేంజర్!



సీతాఫలాన్ని పేదవాడి ఆపిల్ గా చెబుతారు. సీతాఫలం శీతాకాలంలో లభించే సీజనల్ ఫ్రూట్. ఇది అనేక పోషకాలతో, మంచి రుచితో చూస్తే చాలు ప్రతి ఒక్కరికి తినాలనిపిస్తుంది. అంతే కాదు సీతాఫలంలో ఉండే పోషకాలతో మనకు అనేక అనారోగ్యాల నుండి కూడా ఉపశమనం కలుగుతుంది. సీతాఫలంలో అనేక ఔషధగుణాలు ఉంటాయి. సీతాఫలం ఆకులు, బెరడు, గింజలు, వేరు ఇలా ప్రతి భాగాన్ని చాలా వ్యాధుల నివారణలో ఉపయోగిస్తూ ఉంటారు . సీతాఫలం ఎవరు తినకూడదు అయితే అటువంటి సీతాఫలాన్ని కొంతమంది తినకూడదు అని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఒకవేళ తిన్నా చాలా మితంగా తినాలని సూచిస్తున్నారు. అసలు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సీతాఫలాలను తినకూడదు ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ప్రస్తుతం చాలామంది డయాబెటిస్ తో ఇబ్బంది పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ విపరీతంగా పెరిగిపోతుంది. ఇక మన దేశంలో డయాబెటిస్ బాధితులు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?" వీరు సీతాఫలాలు తినొద్దు మన జీవనశైలి కారణంగా, సరైన వ్యాయామం, పౌష్టికాహారం లేకపోవడం, ఒత్తిడి విపరీతంగా పెరగడం వంటి కారణాలతో చాలామంది డయాబెటిస్ తో బాధపడుతున్నారు. ఇక అటువంటి వారికి సీతాఫలాలు తినడం ఏమాత్రం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎవరైతే మధుమేహంతో బాధపడతారో వారు సీతాఫలాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సీతాఫలంలో ఫ్రక్టోజ్ ఉండడం వల్ల ఇది డయాబెటిస్ పేషెంట్స్ కు మంచిది కాదని చెబుతున్నారు. సీతాఫలాలు తింటే ఈ సమస్యలు పెరుగుతాయి అయితే ఇన్సులిన్ ఉపయోగించిన డయాబెటిస్ పేషెంట్స్ సీతాఫలాన్ని మితంగా తీసుకోవచ్చని, 15 రోజులకు ఒకటి మాత్రమే తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక ఈ సీజన్లో ఎవరైతే దగ్గు, జలుబు వంటి సమస్యలతో బాధపడుతున్నారో, వారు సీతాఫలాలకు దూరంగా ఉంటే మంచిదని చెబుతున్నారు. జలుబు, దగ్గుతో బాధపడే వారికి సీతాఫలాలు ఎక్కువ తింటే సమస్య మరింత పెరుగుతుంది. %ూశీషవతీవs దీఎ% నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! ఎ %ూఅవఅఅsఖు sవశ్రీబస్త్రబ% సీతాఫలాలలో ఈ సమస్యలకు ఆస్కారం ఎక్కువగా తినడం వల్ల కొంతమందికి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉందని, కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలతో ఇబ్బంది పడతారని, కొందరు విరోచనాలు సమస్యలతో కూడా బాధపడవచ్చని చెబుతున్నారు. కొంతమందికి సీతాఫలం తింటే అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని, సీతాఫలాలతో కొందరికి శరీరం పైన దురద, ఎర్రటి దద్దుర్లు వస్తాయని అలాంటి సమస్య ఉన్నవారు తినకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఇక సీతాఫలంలో అనోనాసిన్ అనే టాక్సిన్ ఉంటుందని, ఎక్కువగా సీత ఫలాలను తినడం వల్ల నరాల సంబంధిత సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. గర్భిణులు కూడా సీతాఫలాలను తక్కువ తింటే మంచిదని సూచిస్తున్నారు. పొరబాటున విత్తనాలు మింగితే గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది.

## నువ్వులు ఇచ్చే ఆరోగ్యప్రయోజనాలు తెలిస్తే నివ్వెరబోవాల్సిందే!

నువ్వులు మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. చలికాలంలో ముఖ్యంగా నువ్వులు తినడం చాలా మంచిదని చెబుతారు. నువ్వులు మన శరీరానికి వేడి పుట్టించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండడం వల్ల చలికాలంలో దీనిని సూపర్ ఫుడ్ గా చెబుతూ ఉంటారు. నువ్వులలో ఉండే పోషకాలు మనల్ని అనేక అనారోగ్య సమస్యల నుండి కాపాడతాయి. నువ్వులతో ఆరోగ్యం నువ్వులలో మన శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా ఉంటాయి . క్యాల్షియం, పొటాషియం, జింక్, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలతో నువ్వులు మనల్ని అనేక అనారోగ్య సమస్యల నుంచి కాపాడతాయి. ప్రతిరోజు ఒక చెంచాడు నువ్వులు తిన్నా, లేదా బెల్లంతో కలిపి ఒక నువ్వుల ఉండ చేసుకుని తిన్నా మనకు బోలెడంత ఆరోగ్యం వస్తుంది. "సీతాఫలాలు వీళ్ళు అసలే తినొద్దు.. డేంజర్!" నువ్వులతో ఎముకలకు పుష్టి నువ్వులలో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాల కంటే అధికంగా కాల్షియం ఉన్న నువ్వులు తినడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మన కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుండి నువ్వులు మనకు ఉపశమనం కలిగిస్తాయి. వీటిని తినడం వల్ల దంతాలకు కూడా బలం చేకూరుతుంది. నువ్వులతో ఈ సమస్యకు చెక్ నువ్వులలో ఐరన్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది రక్తహీనత సమస్యతో బాధపడే వారికి చాలా బాగా పనిచేస్తుంది. ఎవరైతే రక్తహీనతతో బాధపడతారో వారు ఒక చెంచా నువ్వులను తినడం వల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడతారు. అలాగే మన రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా నువ్వులు ఎంతో బాగా ఉపయోగపడతాయి. శరీరంలో హిమోగ్లోబిన్ లెవెల్స్ ను పెంచడానికి కూడా నువ్వులు దోహదం చేస్తాయి.

## రోజ్ మేరీ వాటర్‌తో జుట్టు రాలడం తగ్గుతుందా?




రోజ్‌మేరీ వాటర్ అంటే తాజా రోజ్‌మేరీ ఆకులను వేడి నీటిలో నానబెట్టి తయారు చేసిన ఒక రకమైన కషాయం. ఈ సుగంధ మూలిక అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఆయుర్వేదంలో కూడా ఎంతో ప్రాచీన చరిత్రను కలిగి ఉంది. ఇటీవల కాలంలో, రోజ్‌మేరీ వాటర్ జుట్టు సంరక్షణలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. జుట్టు పెరుగుదల , ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. రక్తప్రసరణను మెరుగుపరచడం రోజ్ మేరీ నూనెలో పైనిన్, కెఫీర్ వంటి సహజ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మెరుగైన రక్తప్రసరణ వల్ల జుట్టు కుదుళ్లకు అవసరమైన పోషకాలు చేరతాయి, దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?" జుట్టు రాలడాన్ని నివారిస్తుంది రోజ్ మేరీ నూనెలలోని యాంటీ ఆక్సిడెంట్లు తల చర్మాన్ని రక్షిస్తూ, క్షీణతను తగ్గించేందుకు సహాయపడతాయి. జుట్టు రాలడాన్ని కలిగించే ఎంజైములను నియంత్రిస్తాయి. ఇది జుట్టును బలపరుస్తుంది, దెబ్బతిన్న జుట్టును మరమ్మత్తు చేస్తుంది . జుట్టు చివర్లు చిట్లడాన్ని నిరోధిస్తుంది. తల చుండు నివారణ తల చర్మం పీహెచ్ స్థాయిని సమతుల్యం చేస్తూ, చర్మ సమస్యలను తగ్గించడంలో రోజ్ మేరీ సహాయపడుతుంది. స్కాల్ప్ ఇన్‌ఫెక్షన్లు, వడదెబ్బ వంటి సమస్యల వల్ల జుట్టు రాలడం జరుగుతుంది, ఇవి తగ్గుతాయి. దీనిలోని యాంటీ మైక్రోబయల్ లక్షణాలు తల చుండ్రును నివారించడంలో సహాయపడతాయి. డిహైడ్రోటెస్టోస్టెరాన్ (%ణను%) నివారణ: %ణను% హార్మోన్ జుట్టు కుదుళ్లను బలహీనపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. రోజ్ మేరీ నూనె ఈ హార్మోన్ ప్రభావాన్ని తగ్గించి, జుట్టు రాలడాన్ని నియంత్రించగలదు. "నువ్వులు ఇచ్చే ఆరోగ్యప్రయోజనాలు తెలిస్తే నివ్వెరబోవాల్సిందే!" %ూశీషవతీవs దీఎ% రోజ్ మేరీ వాటర్‌ను ఎలా ఉపయోగించాలి? రోజ్ మేరీ నూనెలను నీటితో కలిపి రోజ్ మేరీ వాటర్ తయారుచేసి, తల మీద స్ప్రే చేయవచ్చు. తల శుభ్రంగా కడిగి, రోజ్ మేరీ వాటర్‌ను అప్లై చేయడం వల్ల దాని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సున్నితంగా తల చర్మంపై మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది. రోజ్ మేరీ నూనెలను క్యారియర్ ఆయిల్స్ (అరగంట, కొబ్బరి నూనె)తో కలిపి తలకు మసాజ్ చేస్తే, ఇది జుట్టు ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. మీ షాంపూల్లో కొన్ని చుక్కలు రోజ్ మేరీ నూనె కలిపి వాడితే జుట్టు నిగారింపు పెరుగుతుంది. రోజ్ మేరీ వాటర్ జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడగలదని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, దీన్ని సహజమైన పరిష్కారంగా చూడాలి. సరైన ఆహారం, మంచి జీవనశైలి, తగిన జుట్టు సంరక్షణ విధానాలను అనుసరించడం చాలా ముఖ్యం. రోజ్ మేరీ వాటర్‌తో పాటు, వివిధ వైద్య చిట్కాలను ఉపయోగించి, మీ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# మార్కెట్

## ఆరోగ్య బీమాలోకి ఎల్ఐసీ.. మణిపూర్ సిగ్నాతో చర్చలు




కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ 'భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)'.. ఆరోగ్య బీమా రంగంలో అడుగు పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. అందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలో 50 శాతం వాటా కొనుగోలుకు చర్చిస్తున్నట్లు సమాచారం. ఎల్ఐసీ ప్రస్తుతానికి జీవిత బీమాకు పరిమితమైనా.. తన పోర్ట్ ఫోలియోను ఆరోగ్య రంగానికి విస్తరించడానికి మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ లో వాటా కొనుగోలు ఉపకరిస్తుంది.అమెరికా సిగ్నా కార్పొరేషన్, మణిపాల్ ఎడ్యుకేషన్-మెడికల్ గ్రూప్ జాయింట్ వెంచర్ బీమా సంస్థే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్. ఇందులో మణిపూర్ గ్రూపునకు 51 శాతం, సిగ్నా కార్పొరేషన్‌కు 49 శాతం వాటాలు ఉన్నాయి. ఈ జాయింట్ వెంచర్ కంపెనీలో 50 శాతం వాటా కొనుగోలు కోసం ఎల్ఐసీ చర్చిస్తున్నది. దీనికి అనుగుణంగా రెండు సంస్థలు తమ వాటా తగ్గించుకోనున్నాయి. ప్రస్తుతం చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని ఓ ఆంగ్ల దినపత్రిక వార్తకథనం. ఆరోగ్య బీమా రంగంలోకి ఎంటర్ కావాలని భావిస్తున్నామని గతంలోనే ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి చెప్పారు. ఇప్పటికే ఆరోగ్య రంగంలో సేవలందిస్తున్న బీమా సంస్థలో వాటాలను కొనుగోలు చేస్తామని, అందుకు కసరత్తు జరుగుతున్నదన్నారు. మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలో ఎల్ఐసీ రూ.1750-2000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది.

## 4 లక్షల కోట్లు.. అప్పులతో టెలికం కంపెనీల సతమతం

దేశీయ టెలికం సంస్థలు రుణాలతో సతమతమవుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరినాటికి నాలుగు టెలికం సంస్థల అప్పు రూ.4,09,905 కోట్లుగా ఉన్నట్లు పార్లమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోకసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. వొడాఫోన్ ఐడియా అత్యధికంగా రూ.2.07 లక్షల కోట్లు రుణం ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్లు, జియోకు రూ.52,740 కోట్లు, బీఎస్ఎన్ఎల్ అప్పు రూ.28,092 కోట్లుగా ఉన్నట్లు చెప్పారు.

## ఒత్తిడిలో పౌల్ట్రీ పరిశ్రమ..

### -కేంద్ర ప్రభుత్వం చేయూతనివ్వాలి




పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు దేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధికి కీలకంగా ఉన్న పౌల్ట్రీ పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిలో ఉన్నదని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోగల హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 16వ ఎడిషన్‌ను ఐపీఈఎంఏతో కలిసి నిర్వహిస్తున్నారు. మాదాపూర్, నవంబర్ 27: దేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధికి కీలకంగా ఉన్న పౌల్ట్రీ పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిలో ఉన్నదని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోగల హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 16వ ఎడిషన్‌ను ఐపీఈఎంఏతో కలిసి నిర్వహిస్తున్నారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్ బుధవారం మొదలైంది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయ్ సింగ్ మాట్లాడుతూ.. ఏటా దేశ జీడీపీకి రూ.1.35 లక్షల కోట్ల సహకారాన్ని పౌల్ట్రీ ఇండస్ట్రీ అందిస్తున్నదన్నారు.లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల్నీ కల్పిస్తున్నదని, అలాంటి ఈ పరిశ్రమ.. ముడిసరుకు వ్యయాలు పెరగడం వల్ల కుదేలవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న, సోయా వంటి దాణా ఉత్పత్తులతోపాటు పౌల్ట్రీ ఇండస్ట్రీ పరికరాలపై జీఎస్టీ భారం పెరిగిపోయిందని, దీన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రుణ లభ్యతనూ పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వ్యాక్సిన్ దిగుమతులకు సత్వర అనుమతులివ్వాలన్న ఆయన.. పిల్లల్లో పోషకాహార లోపం సమస్యను అధిగమించడానికి దేశవ్యాప్తంగా పాఠశాలల భోజన కార్యక్రమాలలో గుడ్డును చేర్చాలనీ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారందాకా కొనసాగనున్న ఈ ఎక్స్‌పోకు 40 వేలకుపైగా సందర్శకులు వస్తారని నిర్వాహకుల అంచనా.

## భారీగా పెరగనున్న పసిడి, చమురు ధరలు..



అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, ముడి చమురు ధరలు వచ్చే ఏడాది ఆఖరుకల్లా భారీగా పెరుగవచ్చని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే ఔన్స్ పసిడి విలువ 2025 డిసెంబర్ నాటికి ఏకంగా 3,150 డాలర్లను తాకవచ్చని చెప్తున్నది. ఇది ప్రస్తుతంతో పోల్చితే 19 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గ్లోబల్ మార్కెట్‌లో ఇప్పుడు ఔన్స్ 2,550 డాలర్ల వద్ద ఉన్నది. కాగా, అంచనా నిజమైతే భారతీయ మార్కెట్లో తులం బంగారం లక్ష దాటేయడం ఖాయం. ఇక బ్యారెల్ క్రూడాయిల్ రేటు 100 డాలర్లకు చేరవచ్చని అంటున్నది. ఇప్పుడిది 70 డాలర్లలో ఉన్నది.ప్రపంచవ్యాప్తంగా నెలకొనే ప్రతికూల పరిస్థితులు.. ఓవైపు మదుపరులను, మరోవైపు డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సురక్షిత మదుపు సాధనమైన బంగారంతోనే తమ పెట్టుబడులకు రక్షణ అని మెజారిటీ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అందుకే ద్రవ్యోల్బణం పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లు పతనమవుతున్నా, యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా, అధికారాలు మారి వ్యాపార-వాణిజ్య పరిస్థితులు దిగజారినా.. వెంటనే పెట్టుబడులను గోల్డ్ వైపునకు మళ్లిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఇలాంటి ఘటనలకు ఎక్కువగానే ఆస్కారముందని, పుత్తడి ధరలు ఆల్‌టైమ్ హైల్లోకి చేరడం ఖాయమన్న అభిప్రా యాలు గట్టిగా వ్యక్తమవుతున్నాయిప్పుడు. ఇక పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు క్రూడాయిల్ ధరల్ని సహజంగానే ఎగదోస్తాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇబ్బందికర వాతావరణం తప్పక ముడి చమురును ఖరీదెక్కిస్తుందని అంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దీనిపై ఐరోపా దేశాల వైఖరి, డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా తీసుకునే నిర్ణయాలు, చైనాతో సుంకాల పోరు ఇలా అనేకాంశాలతో క్రూడ్ సెంచరీ కొడుతుందన్న అంచనాలు పుష్కలంగా వస్తున్నాయి.

**అమెరికానే..**

అటు బంగారం కావచ్చు, ఇటు ముడి చమురు కావచ్చు.. ఈ రెండు కమోడిటీ మార్కెట్లను అమితంగా ప్రభావితం చేస్తున్నది అమెరికా ప్రభుత్వ నిర్ణయాలు, ఆ దేశ ఆర్థిక పరిస్థితులే. వచ్చే ఏడాది జనవరిలో అగ్రరాజ్యంలో అధికార మార్పిడి జరుగనున్నది. ట్రంప్ అధ్యక్షుడు కానున్నారు. దీంతో ట్రంప్ దుందుడుకు వైఖరి, ఇప్పటికే బలహీనంగా ఉన్న అమెరికా ఆర్థిక వ్యవస్థ.. గోల్డ్, క్రూడ్ రేట్లను అమాంతం పెంచేస్తాయన్న అంచనాల్ని గోల్డ్‌మన్ సాచ్స్ వేస్తున్నది. ద్రవ్యోల్బణం భయాలు, ఆర్థిక ఇబ్బందులు గోల్డ్ ఈటీఎఫ్‌లకు డిమాండ్‌ను పెంచుతాయని, ముఖ్యంగా అమెరికా రుణ భారం.. అమెరికాసహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులను బంగారం కొనుగోళ్లకు ఉసిగొల్పవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఇక ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు.. బాండ్, స్టాక్ మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేస్తాయన్నది తెలిసిందే. దీంతో విదేశీ మదుపరుల పెట్టుబడుల తీరు కూడా ప్రధానం కానున్నది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ విలువ కదలికల్నీ తక్కువగా చూడలేం. కాగా, ఇరాన్‌కు చమురు సరఫరాపై ట్రంప్ సర్కారు వ్యవహార శైలి, హోర్ముజ్ జలసంధి మూసివేత తదితర అంశాలు ముడి చమురు ధరలకు రెక్కల్ని తొడుగుతాయని సాచ్స్ చెప్తున్నది. పెరిగిన బంగారం ధరభారీగా పతనమైన బంగారం ధరలు కోలుకున్నాయి.

## భారీ నష్టాలతో ముగిసిన ఇండెక్స్‌లు



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అనుసరించే వాణిజ్య విధానాలు, వడ్డీరేట్లపై యూఎస్ ఫెడ్ రిజర్వు వైఖరిలో అనిశ్చితి ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. గురువారం మంత్లీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ఎక్స్‌పైరీ డేట్ కూడా జత కలవడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా నష్టాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1190 పాయింట్లు (1.48 శాతం0 నష్టపోయి 79,043.74 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80,447.40 పాయింట్ల గరిష్టానికి చేరుకుని 78,918.92 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. అలాగే ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 360.75 పాయింట్లు పతనమై 23,914.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 24,345.75 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. 23,873.35 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. ఉక్రెయిన్ విద్యుత్ మౌలిక వసతుల ప్రాజెక్టులపై రష్యా క్షిపణి, డ్రోన్ దాడులు చేయడంలో భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతాయన్న భయాల మధ్య ఈక్విటీ మార్కెట్లు పతనం అయ్యాయి.ఎన్ఎస్ఈ -50లో 46 స్టాక్స్ నష్టాలతో సరి పెట్టుకున్నాయి. ఎస్బీఐ లైఫ్, ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ లైఫ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ 5.43 శాతం వరకూ నష్టపోయాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్బీఐ, సిప్లా స్టాక్స్ మాత్రం 1.63 శాతం వరకూ లాభ పడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్-100, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 ఇండెక్స్‌లు 0.05 శాతం చొప్పున పతనం అయ్యాయి. అత్యధికంగా నిఫ్టీ ఐటీ ఇండెక్స్ రెండు శాతానికి పైగా నష్టపోగా, నిఫ్టీ ఆటో, ఫైనాన్సియల్స్, ప్రైవేట్ బ్యాంక్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్ కేర్ ఇండెక్స్‌లు నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్ యూ బ్యాంక్, మీడియా ఇండెక్స్‌లు 0.93 శాతం వరకూ లాభ పడ్డాయి.బీఎస్ఈ సెన్సెక్స్ -30 ఇండెక్స్‌లో ఎస్బీఐ మినహా అన్ని షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ స్టాక్స్ నష్టపోయారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్లు, ఔన్స్ బంగారం 2645 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## లావా నుంచి స్మార్ట్ ఫోన్ లావా యువ 4..

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ తన ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్.. లావా యువ 4 ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, 8-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, రెండు స్టోరేజీ ఆప్షన్లతో అందుబాటులో ఉంది. లావా యువ 4 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ ర్యామ్ స్టోరేజీ వేరియంట్ రూ.6,999, 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.7,499లకు లభిస్తుంది. గ్లాసీ బ్లాక్, గ్లాసీ పర్పుల్, గ్లాసీ వైట్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుందీ ఫోన్. ఆఫ్‌లైన్ రిటైల్ షోరూమ్‌ల్లో లభిస్తుందీ ఫోన్.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు వితరణ



**పెద్దపల్లి రూరల్,నవంబర్ 28(నినాదం న్యూస్):**
పెద్దపల్లి మండలంలోని మారేడుగొండ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆద్వర్యంలో బెంచీలు వితరణ చేశారు.జోనల్ ఛైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక ఆర్థిక సహకారంతో 45 వేల రూపాయల విలువ గల 25 డెస్క్ బెంచీలను గురువారం పాఠశాలలో అందించారు.విద్యార్థుల సౌకర్యం కోసం డెస్క్ బెంచీలు అందించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్క జానకి, జోన్ చైర్మన్ రేకులపల్లి సుష్మ,లయన్స క్లబ్ ప్రెసిడెంట్ వేల్పుల రమేశ్, కార్యదర్శి బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు,బెల్లంకొండ జైపాల్ రెడ్డి,నిట్టూరి శ్రీనాథ్ కుమార్, మెతుకు తిరుపతి,మట్ట రాంరెడ్డి, పాంపాటి శ్రీకాంత్,ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని వ్యవసాయ బావిలో శవం లభ్యం



**పెద్దపల్లి నవంబర్ 28(నినాదం న్యూస్):**
పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని కిక్కుడు గోవిందమ్మ కు చెందిన వ్యవసాయబావిలో గుర్తుతెలియని అందాద 35-40 సంవత్సరాల గల మగ వ్యక్తి శవం కుళ్లిపోయిన స్థితిలో ఉందని సమాచారం అందడంతో పెద్దపల్లి ఎస్సై సంఘటన స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని బయటకు తీసి వెతకగా అతని ప్యాంట్ జేబులో ఒక ఆధార్ కార్డు లభ్యమైనది.మృత దేహాన్ని ఎవరైనా గుర్తించిన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు.మృతదేహం ఆనవాళ్లు ఎత్తు సుమారు 5.6 ఫీట్లు వయస్సు 35-40 సంవత్సరాలు కాకి కలర్ స్వెటర్,బ్లూ జీన్స్ ధరించి ఉందని స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## హాలో మాల-చలో హైద్రాబాద్

### -మాల సింహగర్జనకు తరలిరండి



**8 ఇంక్లైన్ కాలనీ, నవంబర్ 28 (నినాదం న్యూస్):**
మాలల ఐక్యతను చాటేందుకు డిసెంబర్ 1 న హైద్రాబాద్ జింఖాన గ్రౌండ్ లో జరిగే మాల సింహగర్జన కు మాల కుల బంధువులు అధిక సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 8వ కాలనీ మాల సంఘం ఆద్వర్యం లో జరిగిన సమావేశంలో నాయకులు మేదరి నర్సింగరావు,ఓరం సురేష్,చెలిమెల శ్రీనివాస్,బైరం సదానందం,మేదరి రవితేజ,కంక శ్రావణ్, కాటం భాస్కర్,దుబాసి కార్తిక్,పలిగి హరికిరన్ లు పిలుపునిచ్చారు, 8వ కాలనీ నుండి డిసెంబర్ 1 వతేది ఉదయం 8 గం.లకు బస్సు బయలుదేరుతుందని నాయకులు తెలిపారు, హైద్రాబాద్ లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి మాల బంధువులు భారీ గా హాజరై ప్రభుత్వానికి మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**సుల్తానాబాద్, నవంబర్ 28(నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని జవహర్ నగర్ నాలుగవ వా ర్డులో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాని కి విశేష స్పం దన లభించింది. స్థానిక వార్డుకు చెం దిన పెగడ పరుష రాములు ఆధ్వర్యంలో హైదరా బాద్ లోని వేస్ట్ మారేడుపల్లి సికింద్రాబాద్ కు చెం దిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన శిబిరంలో పలువురికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించికంటిఅద్దాలను అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి తమ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు.తమ ఆసు పత్రికి చెందిన బస్సు అందుబాటులో ఉంటుందని హైదరాబాద్ కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించిన అనంతరం తిరిగి మళ్లీ యధా స్థానానికి చేరుస్తా మని ఆపరేషన్ అనంతరం నాలుగు సార్లు తమ సిబ్బంది ఉచితంగా వచ్చి పేషెంట్ కు అవసరమై న చికిత్స లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భా స్కర్, స్థానిక యువత ఎల్లే రాజ్, రవీందర్, నరేం దర్, వైద్య సిబ్బంది, మ హిళలు పలువురు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం



**సుల్తానాబాద్, నవంబర్ 28 (నినాదం న్యూస్):**
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం అని పె ద్దపల్లి జిల్లాగ్రంధాలయచైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టంచేశారు.గురువారంసుల్తానాబాద్ మం డలం గర్రెపల్లి గ్రంథాలయానికి72 పుస్తకాలను గ్రం థాలయానికి అందజేశారు.బుధవారం గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గర్రెపల్లి గ్రంథాలయా న్ని సందర్శించగా గర్రెపల్లి కి చెందిన నిరుద్యోగు లు గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పుస్తకాలు కావాలని చైర్మన్ ను అడగగా వెంటనే స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంధాల శాఖ ద్వారా పుస్తకాలను అందించారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

- సైబర్ నేరాలపై అవగాహన
- మంథని సిఐ రాజు గౌడ్



**మంథని నవంబర్ 28 (నినాదం న్యూస్):**
విద్యార్థులకు క్రమశిక్షణతో మెలగాలని విద్యతోనే ఏదైనా సాధ్యం అవుతుందని మంథని సీఐ రాజు గౌడ్ తెలిపారు. గురువారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తుపదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిందన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, యువత ఫోన్ లో ఫేస్ బుక్ కు ఇంటర్నెట్ కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలన్నారు. యువత చేడు వ్యసనాలకు అలవాటు పడి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుందని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చి, అధ్యాపకులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ రమేష్ కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## 51మంది విద్యార్థుల ప్రాణాలు తీసిన ప్రభుత్వం

- గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడిన ప్రభుత్వం
- ఏబివిపి విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్



**పెద్దపల్లి, నవంబర్28(నినాదం న్యూస్):**
ఏడాది గడవక ముందే 51మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలను తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరింనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మండిపడ్డారు. గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ప్రవీణ్ మాట్లాడుతూ,గత ప్రభుత్వం మాధిరిగానే ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గురుకులాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని, మధ్యాహ్న భోజనం వికటించడంతో విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు.ఈ యేడాదిలోపే 886మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనుతో ప్రాణాపాయస్థితి నుండి బయటపడ్డారన్నారు.ఒక సంఘటన మరవకముందే మరో దురదృష్టకర సంఘటన చోటుచేసుకోవడం పట్ల ఆందోళన చెందారు. మద్యానికి మంత్రి ఉన్నప్పుడు విద్యకు మంత్రి ఎందుకు లేదని ప్రవీణ్ ప్రశ్నించారు. విద్యార్థిలోకాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం మానేసిందని,వరుస సంఘటనలు జరుగుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేకుండాపోయిందని విమర్శించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,జోనల్ ఇంచార్జ్ దినేష్,నాయకులు ముమ్మడి అరవింద్, శివకుమార్,మణికంత, ఉదయ్ కిరణ్,శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

### -మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు



**మంథని టౌన్ నవంబర్ 28 (నినాదం న్యూస్) :**
అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. గురువారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. అంతేగాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజి అంటే అభిమానం ఎక్కువని శివాజి, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుదుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, అజీంఖాన్, గొటికారి కిషన్, బూడిద శంకర్, మంథని సత్యనారాయణ, అక్కపాక సదయ్య, ఉడుత పర్వతాల్ యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్, అయిలి శ్రీనివాస్, కాసిపేట సాంబయ్య, మంథని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, జనగామ సదువలి, కావేటి సమ్మయ్య, మాసిరెడ్డి రాజిరెడ్డి, అక్కపాక సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని పరిధిలో ఈవ్ టీజర్ల బెడద


- ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు
- పట్టించుకోని పోలీసులు




**మంథని, నవంబర్ 28 (నినాదం న్యూస్):**
మంథని పట్టణ పరిధిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల (బాలికలు) ఈవ్ టీజింగ్ పాల్పడుతున్న యువత ఆగడాలు రోజూ రోజుకీ శ్రుతి మించుతున్నాయ్. నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో సుమారు పదికి పైగా పాఠశాలలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీరిలో సగానికి పైగా అమ్మాయిలు విద్యనభ్యసిస్తున్నారు. స్థానిక బస్టాప్ లో మొదలైన ఈ ఆకతాయిల వేధింపులు విద్య సంస్థల వద్దకు వెళ్ళే దాకా కొనసాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పట్టణంలోనీ పలు వీధుల్లో సైతం వేధింపులు కొనసాగుతుండటంతో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం విద్యాసంస్థలు మొదలయ్యే సమయంలో ద్విచ్రవాహనంపై ముగ్గురు చొప్పున ఆకతాయిలు తిరుగుతూ ఈలలు, కేరింతలతో విద్యార్థినులను కామెంట్లు చేస్తున్నారు. మళ్ళీ అదే బ్యాచ్ సాయంకాలం నాలుగు, ఐదు గంటల మధ్య అదే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల విద్యార్థినులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి వివరాలూ తెలపాలని పాఠశాలలు, కళాశాలల్లో అవగహన కార్యక్రమాలు చెప్పట్టే పోలీసులు ఒక్క ఆకతాయినీ పట్టుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమకు అవగహన కల్పిస్తే ఏం లాభం లేదని, తమ వెంట పడి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు. గతంలో కొన్ని సార్లు పోలీసులు విద్యా సంస్థల వద్ద నిఘా పెట్టినప్పటికీ అదీ కంటి తుడుపు చర్యలుగా మిగిలాయి. పోలీసులు యూనిఫాం లో కనపడగానే ఆకతాయిలు తమ రూట్ లను మార్పు చేసుకుని అదనుగా ఉన్న సమయంలో మళ్లీ అదే విధంగా రెచ్చిపోతున్నారు. రేపు ఏదైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎలా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాలప్రకాష్ రావు
- ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా తెలంగాణ
- చలో మహబూబ్ నగర్ విజయవంతం చేయండి



**సుల్తానాబాద్, నవంబర్ 28 (నినాదం న్యూస్):**
ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. గు రువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ నెల 28,29, 30 తేదీలలో వ్యవసాయశాఖఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చలో మహబూబ్ నగర్ వ్యవసాయ ప్ర దర్శనలు, బహిరంగ సభ తో రైతు పండుగలు జ రుపుకుంటున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యే యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఏక కా లంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం ప ట్ల రైతన్నల కుటుంబాలలో చిరునవ్వులు వెల్లవి రుస్తూన్నాయనిపేర్కొన్నారు.ఆధునిక వ్యవసా య విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అ ధిక ఉత్పత్తి తీసుకు రావాలని రైతులను కోరారు. ఇప్పటి వరకు సిసిఐ ద్వారా 7,139 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్ళు చేసి రూ.లు 5,36.92,419/- పత్తి రై తులకు చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. సుల్తా నాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో పిఎసిఎస్ ఆ ధ్వర్యంలో 34 కేంద్రాల్లో, ఐకెపి ఆధ్వర్యంలో 11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్నా యని, సనాతకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల రూ పాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. 2024-25 సం. నాకు గాను మార్కెట్ కమిటీ ఆదాయం 2కో ట్ల 80 లక్షలను ప్రభుత్వం నిర్ణయించిందని, నవం బర్ 2024 వరకు కోటి 70 లక్షల ఆదాయం వ చ్చిందని అన్నారు. మండలంలోని రైతులు "చలో మహబూబ్ నగర్ కుతరలివచ్చిసభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో జి ల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రత్యేక శ్రేణి కా ర్యదర్శి ఎన్. మనోహర్ పాల్గొన్నారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 28( నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభా ప్రాంగణం శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. పెద్దకల్వల సబ్ స్టేషన్ సమీపంలో వద్ద జరుగుతున్న సభ ఏర్పాట్లను కలెక్టర్ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సభా స్థలంలో పిచ్చి మొక్కల తొలగించాలన్నారు. హైదరాబాద్ నుంచి బృందం వచ్చి స్టేజి నిర్మాణ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం గురువారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం మేరకు రానున్న మూడు రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### -మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ రవీందర్



**మంథని నవంబర్ 28 (నినాదం న్యూస్):**
ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ రవీందర్ అన్నారు. గురువారం ఆయన ముత్తారం మండలంలోని దడియాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం విషయంలో రాజీపడ వద్దని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం ప్రతిరోజు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## మందు బాబులపై కొరడా

### -ముగ్గురికి జైలు . 11 మందికి జరిమాన

**పెద్దపల్లి,నవంబర్ 28(నినాదం న్యూస్):**
మందు బాబులు పోలీసులకు పట్టుబడితే ఇక జైలుకు తప్పదని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ హెచ్చరించారు.ప్రతినిత్యం బ్రీతింగ్ ఆన్ లైజర్ ద్వారా తనిఖీలు చెస్తూ మందు బాబులపై పెద్దపల్లి సీఐ కోరాడా జులిపిస్తున్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మందుబాబులపై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు.ఈ మేరకు గురువారం 14 మందిని కోర్టులో హాజరు పర్చగా విచారించిన జర్జి మంజుల జరిమానాలతో పాటు మందు బాబులను ఏకంగా జైలుకు తరలించడంతో పాటు కొంత మందికి సామాజిక సేవ కార్యక్రమాల శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఈరెల్లి సతీష్ కు 3 రోజులు,మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట కు చెందిన మొగుళ్ల సంతోష్ కు 2 రోజలు,పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు 2 రోజులు,జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.



## దన్విత... మెమొరీ
# అద్వితీయత

**చింతపల్లి , నవంబర్ 28(నినాదం న్యూస్):** ఆరు నెలల చిన్నారి దన్విత మేధస్సు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పాప జ్ఞాపకశక్తి పలువురిని అబ్బురపరుస్తుంది. మండలంలోని వర్కాల గ్రామానికి చెందిన తిగుళ్ల శ్రావణి, శివ దంపతుల కూతురు చిన్నారి దన్విత ఏకంగా వివిధ రకాలైన 250 ప్లే కార్డులను గుర్తించి నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకోవడం పట్ల పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. చిన్నారి మేధస్సుకు అబ్బుర పడుతూ శహబాష్ ధన్విత అంటూ చిన్నారికి ముద్దుల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు శివ శ్రావణిలు మాట్లాడుతూ తమ కూతురుకు వచ్చిన రికార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవాలన్న కోరికను వెలిబుచ్చారు. వారి కోరిక నెరవేరాలని ఆశిద్దాం.

## విద్యార్థులకు నాణ్యమైన....
# ఆహారాన్ని అందించాలి

- 17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని నవంబర్ 28 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం ఆయన ఆకస్మికంగా మంథని మండలంలో పర్యటించారు. గుంజపడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో ఉన్న సరుకులను పరిశీలించి సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలన్నారు. పిల్లలకి అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. అనం తరం మండలంలోని నాగారం పి.పి.సి, కన్నాల పి.పి.సి, గుంజపడుగు పి.పి.సి, చిల్లపల్లి ఐ.కే.పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్



అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ, వర్షం వస్తే ఇబ్బంది అవుతుందని అధికారులను ఆదేశించారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పీఆర్ ఏఈ

- బిల్లు ఫైల్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్
- రూ. 5 వేలు పుచ్చుకుంటూ అడ్డంగా దొరికిన కార్తీక్
- వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కలకలం



**వరంగల్ బ్యూరో, (నినాదం):** వరంగల్ జిల్లాలో లంచం పుచ్చుకుంటూ ఓ పంచాయతీరాజ్ ఇంజినీర్ అడ్డంగా బుక్కయ్యాడు. వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేసే ఏఈ కార్తీక్ రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం ఏఈ కార్తీక్ వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్‌ను లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయిం చగా.. గురువారం వలపన్ని పట్టుకున్నారు. హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో లంచం తీసుకుంటూ ఏఈ కార్తీక్ రెడ్‌హ్యాం డెడ్‌గా దొరికిపోయాడు. అనంతరం హన్మకొం డలోని వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వరంగల్ జెడ్పీ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్ ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది.

## సరుకుల నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలించాలి

### హెడ్ మాస్టర్లతో ప్రత్యేక రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 28(నినాదం):** సరుకుల నాణ్యతను ఎప్పటి కప్పుడు పరిశీలించి మధ్యాహ్న భోజనంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లా కలెక్టరే ట్‌లో జిల్లాలోని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల తో మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాఠశా లలో మధ్యాహ్న భోజనం వండే ముందు బియ్యం, పప్పు ,కూరగాయల నాణ్యతను పరిశీలిం చాలన్నారు. వంట గదుల వద్ద పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన విషయంలో రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న సంఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణి స్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థి తుల్లో రాజీ ఉండదని స్పష్టం చేసిందన్నారు. నాణ్యత లోపం, ఆహారం లో కల్తీ జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఏ చిన్న సంఘ టన జరిగినా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేసే పరిస్థితి ఉందన్నారు. బియ్యంలో పురుగులుంటే వెంటనే స్టాక్ చేంజ్ చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. పాఠశాలలో పిల్లలతో కలిసి హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు భోజనం చేసేలా చూడాల న్నారు. తాగునీటి సరఫరా నాణ్యతను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. నల్గొండలో నీటి ట్యాంకులో కోతి పడి మరణించిన సంఘటన చోటుచేసుకుందని, అలాంటి అవాంఛనీయ సంఘటనలేవి జిల్లాలో జరగకూడదన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ మధ్యాహ్న భోజన నాణ్యత పెంచాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు భోజనం చేసే ముందు తప్పని సరిగా హ్యాండ్ వాష్ చేసుకునే విధంగా చూడాలన్నారు.

# అధికారులు ఆదేశించిన మారని వంట కార్మికులు

**స్కూల్‌లో భోజనం వద్దంటున్న విద్యార్థులు - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు - విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంఈఓ**

**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాలలో వంట చేసే వారు వంట చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత పది రోజుల క్రితం భోజనం పై మండల విద్యాధికారికి ఫిర్యాదు ఇవ్వగా విద్యాధికారి కోరపల్లి లోని ప్రభుత్వ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. తనిఖీ చేస్తున్న సందర్భంలో వంటలను పరిశీలించిన విద్యాధికారి నాణ్యత సరిగా లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మధ్యాహ్న భోజన వంట కర్మికురాలును మందలించడం జరిగింది. మందలిస్తున్న సందర్భంలో వంటకార్మికు రాలికి విద్యాధికారికి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యాధికారిపై వంటమనిషిని కుమారుడు విద్యాధికారిపై దురుసుగా ప్రవర్తించినట్లు విద్యాధికారి తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు ఇవ్వగా వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వారిని పిలిచి ఈ విషయంపై చర్చించగా ఇకనుండి భోజన విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగవని ఒకవేళ జరిగితే మాపై చర్య తీసుకొండి అని వంట కార్మికురాలు విద్యధాకారిని కోరారు. పది రోజులు గడిచిన తర్వాత గురువారం రోజున మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన విద్యాధికారి పిల్లలతో కలిసి భోజనం చేసారు.అనంతరం భోజనాన్ని



తనిఖీ చేయగా ఏలాంటి మార్పు కనబడకపోవడంతో వంట కార్మికురాలని పిలిచి పొరపాటు జరగదని మళ్లీ అవే పొరపాట్లు మళ్లీ ఎలా చేస్తారు అని వారిని అడిగారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడానికి మీకు ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది. విద్యార్థుల డబ్బులతోనే మీరు వంట చేస్తున్నారు. మీ సొంత కచ్చుతో చేసినట్టుగా వ్యవహరించడం సబబు కాదని అన్యం పుణ్యం తెలియని పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారిపై మండిపడ్డారు. పిల్లలకు ఇచ్చే భోజనం పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మీపై కచ్చితంగా కలెక్టర్ కి మరొక్కసారి ఫిర్యాదు చేసి మీపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తానని పిల్లలకు ఎలాంటి హాని కలవకుండా వారికి అండగా నిలబడతానని మండల విద్యాధికారి అన్నారు. గురువారం పాఠశాలకు సుమారు 120 మంది విద్యార్థులు హాజరుకాగా కేవలం 45 మంది మాత్రమే భోజనం చేసినట్లు సమాచారం. మిగతా విద్యార్థులు ఇంటి వద్ద నుండి టిఫిన్ బాక్సులు తీసుకుని రావడం కనబడింది.

**పిల్లల భోజన విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు :మండల విద్యాధికారి హేమలత**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని దానిని సక్రమంగా నిర్వహించాల్సిన మధ్యాహ్న భోజన కార్మికులు నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని మండల విద్యాధికారి హేమలత అన్నారు. గురువారం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి ఆమె తిన్నారు. నాణ్యత విషయంలో ఎలాంటి మార్పు రాలేదని పిల్లలు ఈ భోజనాన్ని ఎలా తింటారు అని కార్మికులను ప్రశ్నించగా వారి నుండి నిర్లక్ష్యపు సమాధానం వస్తుందని ఆమె తెలిపారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించకపోతే ఉపేక్షించేది లేదని ఆమె తెలిపారు.

## ఓటీటీలో కిరణ్ అబ్బవరం క



టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాం శంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమ ర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## ధనుష్, ఐశ్వర్యలకు విడాకులు మంజూరు



తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్‌కు విడాకులు మంజూరయ్యాయి. ఈ జంటకు చెన్నై ఫ్యామి లీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ క్రమంలో విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కేసు విచారణ సంద ర్భంగా గతవారం కోర్టుకు హాజరయ్యారు. తాము కలిసి ఉండాల నుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించు కున్నట్లు కోర్టుకు తెలి పారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. తాజాగా ఇద్దరికీ విడాకులు మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. సూపర్ స్టార్ రజనీకాంత్ పెద్దకుమార్తె అయిన ఐశ్వ ర్య.. 2004 నవంబర్ 18న ధనుష్‌ను వివాహం చేసుకుంది. వీరికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గత రెండేళ్లుగా వీరి ద్దరూ విడివిడిగా జీవిస్తు న్నారు. డివోర్స్ ప్రకటన తర్వాత ఈ జంట వారి కుమారుల పాఠశాల కార్యక్రమాలలో కనిపించారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలూ ఐశ్వర్య వద్దే ఉంటున్నారు. అప్పుడప్పుడు తండ్రి ధనుష్ వద్దకు వెళ్లి వస్తున్నట్లు తమిళ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

## థ్యాంక్యూ కేరళ : మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్



'పుష్ప-2 ది రూల్' మూవీ ప్రమోషన్స్ యమా జోరుగా సాగుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూసేందుకు అంతా సిద్ధమవ్వండి అంటూ చిత్ర యూనిట్ సైతం చెబుతోంది. బ్రిలి యంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవడమే కాకుండా.. మరిన్ని అవార్డులను తెచ్చిపెడుతుందని అంతా భావిస్తున్నారు. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మాతలు. డిసెంబరు 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఇప్పటికే బీహార్‌లోని పాట్నాలో జరిగిన 'పుష్ప-2' ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్ టాపిక్‌గా నిలవగా.. చెన్నైలో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు మేకర్స్. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఐకాన్ స్టార్ కోసం ఈ వేడుకకు భారీగా జనాలు తరలి రావడం విశేషం. ఇక ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. థ్యాంక్యూ కేరళ. మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేను. గత 20 ఏళ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం.

## టీం అందరినీ మిస్ అవుతున్నా : రష్మిక



పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరితమైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నాననే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది. టీమ్ అందరిని మిస్ అవుతున్నాననే బాధతో ఒక్కసారిగా కన్నీళ్లొచ్చాయి. నేను చాలా రోజుల తర్వాత ఏడ్చాను. అలా ఎందుకు ఫీల్ అయ్యానో అర్థం కాలేదు. గొప్ప టీమ్‌తో పనిచేసినప్పుడు వారితో తెలియని అనుబంధం ఏర్పడుతుంది. ఆ ఫీలింగే నన్ను కదిలించింది' అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొంది.

## తలైవా బర్త్‌డే గిఫ్ట్... జైలర్-2 షూటింగ్ షురూ..!



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్- కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్ట రను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

సినిమా నినాదం

## అఖిల్ వివాహం ఎప్పుడో చెప్పేసిన నాగార్జున





యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో ఈనెల 26న ఘనంగా జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో అక్కినేని అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇప్పుడు వీరి వివాహం ఎప్పుడు ఉంటుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం శోభితతో డిసెంబర్ 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అఖిల్, నాగ చైతన్య పెళ్లిళ్లు ఒకేసారి చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై నాగార్జున తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఇద్దరి వివాహాలకు కొంత సమయం ఉంటుందని స్పష్టం చేశారు. అఖిల్ వివాహం వచ్చే ఏడాది ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'అఖిల్ విషయంలో నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతనికి కాబోయే భార్య జైనబ్ ఒక మంచి, అందమైన అమ్మాయి. వారు ఇద్దరూ తమ జీవితాలను కలిసి గడపాలని నిర్ణయించుకున్నారు. అందుకు మేమంతా సంతోషిస్తున్నాం. వీరి వివాహం 2025లో జరుగుతుంది' అని ఓ ఇంటర్వ్యూలో నాగార్జున వివరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741